

# నంది పత్రిక


మా కలం - సామాన్యుడి బలం

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 115 | శనివారం 25 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3


## బాలికపై లైంగికదాడి కేసు

## భీమవరం డిఎస్పీపై హైకోర్టు ఆగ్రహం

భీమవరం డీఎస్పీపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భీమవరానికి చెందిన ఓ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో ఫిర్యాదును వెనక్కు తీసుకోవాలని పోలీసులు బెదిరిస్తున్నారని న్యాయస్థానాన్ని బాలిక తల్లి ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. 2లో

## పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో విజయం బీజేపీదే

మొదటిదశలో 110కి పైగా సీట్లు గెలుస్తాం కేంద్రహోం మంత్రి అమిత్ షా ధీమా 2లో



## ఆకర్షణలేని ట్రంప్ గోల్డ్ కార్డు పథకం

నాలుగు నెలల్లో ఒక్కటి మాత్రమే జారీ 2లో

అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హాళవార్డ్ లుట్నిక్




అమెరికాలో శాశ్వత నివాసం కోరుకునే విదేశీయుల కోసం గతేడాది డిసెంబర్‌లో ట్రంప్ ప్రభుత్వం గోల్డ్ కార్డు

## ఆపరేషన్ లోటస్..

రాఘవ్ చద్దా సంచలన ప్రకటనపై ఘాటుగా స్పందించిన ఆప్ 2లో





# గొడ్డలి పార్టీతో జాగ్రత్త సుమీ

కిల్లర్ పార్టీ నేతలు కొత్త ఎత్తుగడలు

వారి వ్యూహాలకు తగ్గట్లుగా ఉండాల్సిందే

ఎంతటి దారుణాలకైనా తెగించేస్తున్నారు 2లో

క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో పార్టీ అధినేత చంద్రబాబు

వైసిపి రాజకీయ కుట్రలతో అప్రమత్తంగా ఉండాలని టిడిపి శ్రేణులను

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. కిల్లర్ పార్టీతో టీడీపీ నేతలు అందరూ జాగ్రత్తగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. కిల్లర్ పార్టీ ఆలోచనా విధానాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి కౌంటర్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో కిల్లర్ పార్టీ దారుణాలకు తెగబడుతోందని.. వారి ఆగడాలు చెల్లనివ్వమని హెచ్చరించారు. జగన్ అండ్ కో రోడ్ల మీదకు వస్తారని, రెచ్చగొడతారని, రప్పా రప్పా అంటారని, ప్రజలను ఇబ్బందులు పెడతారని, చర్యలు తీసుకుంటే రాజకీయ కక్ష అంటారని ఎద్దేవా చేశారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. శిక్షణా తరగతులకు వచ్చిన క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో కాఫీ కబుర్లు కార్యక్రమం నిర్వహించి.. వారికి పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు.



# బెంగాల్‌లో జంగిల్ రాజ్ ఖేల్ ఖతం

భారీ ఓటింగ్ బిజెపి అధికారానికి సూచిక

టిఎంసి పూర్తి మహిళా వ్యతిరేక పార్టీ

ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు 2లో

పశ్చిమ బెంగాల్‌లో నమోదైన భారీ పోలింగ్.. రాష్ట్రంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ జంగిల్ రాజ్ పాలనకు అంతం అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బెంగాల్‌లోని డుమ్ డుమ్‌లో శుక్రవారం జరిగిన బీజేపీ ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి టీఎంసీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో గురువారం జరిగిన తొలి దశ ఓటింగ్‌లో భారీ స్థాయిలో పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కూడా మోదీ మాట్లాడారు. తొలి దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైందంటే అది టీఎంసీ మహా జంగిల్ రాజ్ ప్రభుత్వానికి అంతం మొదలైనట్లే. రాష్ట్రంలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది. బీజేపీకి అండగా నిలుస్తున్న మహిళా ఓటర్లకు ధన్యవాదాలు. గురువారం నాడు బీజేపీకి లభించిన మద్దతు పార్టీ విజయ శంఖారావం పూరించినట్లే. బెంగాల్‌లో ఎక్కడ ప్రజాస్వామ్యాన్ని తన నిరంకుశత్వంతో టీఎంసీ అంతం చేసిందో, అక్కడే, మొదటి దశలోనే ప్రజలు ప్రజాస్వామ్య దేవాలయాన్ని నిర్మించడం ప్రారంభించారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఆయుష్మాన్ భారత్ యోజన పథకాన్ని వర్తింపజేస్తాం. అర్హులైన వారికి ఐదు లక్షల వైద్యం అందిస్తాం. ప్రభుత్వం ఏర్పడ్డ తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే దీనిపై నిర్ణయం తీసుకుంటాం.

## అధికారి అహంకారానికి కార్మికుడి బలి

అమరావతి. ఏప్రిల్ 24 . (నంది పత్రిక ):



ఉన్నతాధికారి ఇంట్లో మృతుడు సురేష్ కు వేధింపులు

దళిత కార్మికుడు సురేష్ మృతితో పోరాటాలకు సిద్ధమవుతున్న కార్మిక సంఘాలు

బాధితులు కార్మికుడు సురేష్ కుటుంబానికి మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ జిల్లా కలెక్టర్ న్యాయం చేసేనా 2లో

# చంద్రబాబువి నీచ రాజకీయాలు..

## దమ్ముంటే జగన్‌పై నేరుగా యుద్ధం చేయాలి: సతీశ్ రెడ్డి

చంద్రబాబు ఆపదలో ఉన్నప్పుడల్లా ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు తప్పుడు కథనాలు అల్లుతున్నాయని వైసీపీ ప్రధాన కార్యదర్శి సతీశ్ రెడ్డి ఆరోపించారు. జగన్ కు లేనిపోని లింకులు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.

వేంపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల హామీల అమలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే చంద్రబాబు ఇలాంటి 'పొలిటికల్ గేమ్స్' ఆడుతున్నారని విమర్శించారు. మాచర్లలో టీడీపీ నేతలు తమలో తాము చంపుకుంటే, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మీద అక్రమ కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జరుగుతున్న హత్యలకు ఏ1గా చంద్రబాబుపైనే కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. పెద్ద దస్తగిరిని హత్య చేయాల్సిన అవసరం నిత్యానంద రెడ్డికి ఏముందని ప్రశ్నించారు. దేవుడు అన్నిటికీ లెక్కలు రాస్తున్నాడని వ్యాఖ్యానించారు. పెద్ద దస్తగిరి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదును కూడా పట్టించుకోకుండా

ఈనాడులో కథనాలు రాస్తున్నారని విమర్శించారు. నీచ రాజకీయాలు మానుకుని, దమ్ముంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారితో నేరుగా యుద్ధం చేయాలని చంద్రబాబుకు సవాల్ విసిరారు.



చంద్రబాబు ఆపదలో ఉన్నప్పుడల్లా ఈనాడు, ఆంధ్రజ్యోతి తప్పుడు కథనాలు అల్లుతున్నాయన్న సతీశ్

జగన్ కు సంబంధం లేని లింకులు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపాటు

పెద్ద దస్తగిరిని హత్య చేయాల్సిన అవసరం నిత్యానంద రెడ్డికి ఏముందని ప్రశ్న 2లో

## సీఎం హామీపై దుష్ప్రచారం..



సీఎం చంద్రబాబు హామీపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం 2లో

తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన మంత్రి నారా లోకేష్

బ్యాటరీ ఆటో హామీపై అసలు వాస్తవాలను వెల్లడించిన ప్రభుత్వం

ఫేక్ వీడియోలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక

# బెంగాల్‌లో జంగిల్ రాజ్ ఖేల్ ఖతం

టీఎంసీ మహిళా వ్యతిరేక పార్టీ. మహిళలు అభివృద్ధి చెందాలని టీఎంసీ కోరుకోవడం లేదు. మహిళల భద్రతే బీజేపీ మొదటి ప్రాధాన్యం. బెంగాల్ ఆడబిడ్డలు అత్యాచారానికి గురై న్యాయం కావాలని కోరితే.. ఆడబిడ్డలు బయటకు రాకూడదని టీఎంసీ ప్రభుత్వం చెబుతోంది. మహిళలు కలలు కనడాన్ని టీఎంసీ అంగీకరించదని వ్యాఖ్యానించారు. ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో హత్యాచారానికి గురైన బాధిత యువతి తల్లి రత్న దేవ్‌నాథ్‌ను ప్రధాని మోదీ కలిశారు. ఆమెను బీజేపీ ఈ ఎన్నికల్లో తన పార్టీ తరఫున పానిహటి నుంచి బరిలోకి దింపింది. ఈ అంశంపై మోదీ స్పందించారు. రత్న దేవ్‌నాథ్.. తన కూతురును కష్టపడి డాక్టర్ చేసింది. కానీ, టీఎంసీ ప్రభుత్వం ఆమె కూతురును తీసుకెళ్లింది. మేం ఆమె తల్లిని మా అభ్యర్థిగా నిలబెట్టాం అని మోదీ అన్నారు.

# అధికారి అహంకారానికి కార్మికుడి బలి

మున్సిపాలిటీలో గత ఎనిమిది నెలలు క్రితం ఉన్నత అధికారి బాధ్యతలు చేపట్టిన తర్వాత మున్సిపాలిటీలో ఎన్నడూ జరగనంత సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి ఆది నుండి ఈ ఉన్నతాధికారికి అహంకారంతో సిబ్బందిని చిన్న చూపు చూడడం, విధుల పేరుతో దూషించటం వంటి సంఘటనలు కోకోల్లలుగా జరిగాయి కొందరు సిబ్బంది ఈ అధికారి సూటి పోటీ మాటలు తట్టుకోలేక ఆయా విధుల నుండి వెళ్లిపోయి స్వామి దేవుడా అని బయటపడడం జరిగింది. దీనికి ఉదాహరణ గత పది సంవత్సరములుగా ఐదు మంది ఉన్నతాధికారుల వద్ద డ్రైవర్గా విధులు చేసిన వ్యక్తి ఈ ఉన్నతాధికారి వేధింపులను తట్టుకోలేక డ్రైవర్గా విధుల నుండి స్వయంగా పక్కకు తప్పుకోవడం ఈయన అహంకారానికి నిదర్శనం ప్రస్తుతం స్వామి దేవుడా అంటూ శానిటరీ విభాగంలో బతుకు జీవుడా అంటూ ట్రాక్టర్ ను నడుపుకుంటూ ఉండటం విశేషం ఈ ఉన్నతాధికారి జులుమును చూసుకొని మరికొందరు ఆయా విభాగాలలో అధికారులు కార్మికులను నోటికి వచ్చినట్టు బూతులు తిట్టడం వేధించడంతో మున్సిపాలిటీలో గతంలో ఎప్పుడూ లేని విధంగా కార్మికులు ముగ్గురు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది అయినా కానీ ఈ ఉన్నత అధికారి తన అహంకారాన్ని ఏమాత్రం తగ్గించుకో పోగా మరింత పదును పెట్టి కార్మికుడి సురేష్ మరణానికి కారణమైనట్లు మున్సిపాలిటీలో చర్చించుకుంటున్నారు మృతి చెందిన దళిత కార్మికుడు సురేష్ సుమారుగా 15 సంవత్సరాల నుండి మున్సిపాలిటీలో కాంటాక్ట్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు ఇప్పటివరకు దాదాపు పది సంవత్సరాల నుండి 5 మంది ఉన్నతాధికారుల ఇంటి వద్ద విధులు నిర్వహించాడు కానీ ఈ ఉన్నత అధికారి టార్చర్ ను భరించలేనంటూ సాటి ఉద్యోగుల వద్ద గత కొద్ది నెలలుగా మొరపెట్టుకుంటున్నట్లు వారు బాధపడుతున్నారు అప్పుడే కార్మికులు సురేష్ కు తాము మద్దతు పలికి ఆ విధుల నుండి తప్పించి వేరే విభాగానికి మార్పించి ఉంటే ఇప్పుడు సురేష్ మృతి చెందే వాడు కాదంటూ వారు కన్నీళ్ల పర్యంతమవుతున్నారు ఇప్పుడు కార్మికుడు సురేష్ మృతి చెందడంతో కుమార్తె కుమారుడు భార్య వారి కుటుంబం పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు మృతి చెందిన దళిత కార్మికుడు సురేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు కార్మిక సంఘాలు అందరం కలిసి పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిస్తున్నారు ఇప్పటికైనా స్పెషల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ ఈ ఉన్నత అధికారిపై చర్యలు తీసుకుని మృతి చెందిన సురేష్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నారు

**సురేష్ కు ఆ గంటలో అసలు ఏం జరిగింది** బుధవారం రాత్రి ఏడు గంటలకు యధావిధిగా ఇంటి వద్ద ఈ ఉన్నతాధికారి టార్చర్ ను ఎప్పుడు నాకు తగ్గుతుందో అని కుటుంబ సభ్యులతో బాధపడుతూ వెళ్లినట్లు సమాచారం ఏడున్నర గంటలకు కాంతి నగర్ లోని ఉన్నతాధికారి ఇంటికి చేరుకున్నాడు అనంతరం 9 గంటల నుండి కుటుంబ సభ్యులు ఫోన్ చేస్తుంటే లిఫ్ట్ చేయడం లేదు ఆ తర్వాత మీ భర్త సురేష్ కింద పడిపోయాడు ఉదయానంద ఆసుపత్రిలో చేర్పించాము చెప్పారు హుటాహుటిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి వెళ్లడంతో ఆసుపత్రి సిబ్బంది మెదుడు లో రక్తస్రావం జరుగుతుంది వెంటనే డబ్బులు కట్టండి చికిత్స చేస్తాము అని చెప్పారు లేదంటే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళమని సూచించారు కుటుంబ సభ్యుల వద్ద చికిత్సకు డబ్బులు లేకపోవడంతో హుటాహుటిన కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అనంతరం మెరుగైన చికిత్స కు అమీలియా హాస్పిటల్ కు తరలించిన ఫలితం లేక శుక్రవారం రాత్రి మృతి చెందడం జరిగింది అసలు బుధవారం రాత్రి 7:30 నుండి ఉదయానంద ఆసుపత్రి చేరుకునే సమయంలో ఉన్నతాధికారి ఇంట్లో ఏం జరిగింది అనేది మిస్టరీగా మారింది సురేష్ మృతి పై పోలీసులు లోతుగా విచారణ చేయవలసిన అవసరం ఉందని మున్సిపాలిటీ సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు

# సీఎం హామీపై దుష్ప్రచారం..

ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని వక్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వీడియోలను ఎడిట్ చేసి దుష్ప్రచారం చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వైసీపీ ఎన్నిసార్లు చెప్పినా తన తప్పుడు ప్రచారాల అలవాటును మార్చుకోవడం లేదని విమర్శించారు.

**అసలేం జరిగిందంటే..** తిరుపతి జిల్లా నాయుడుపేటలో మార్చి 30న జరిగిన టిడ్కో ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముక్కర అంబిక అనే లబ్ధిదారురాలి ఇంటికి వెళ్లి సత్యనారాయణ స్వామి వ్రతంలో పాలుపంచుకున్నారు. ఆమె భర్త ఆటో డ్రైవర్ అని తెలుసుకుని, ఆయనకు జీవనోపాధి కోసం ఒక బ్యాటరీ ఆటోను ఇప్పించాలని జిల్లా కలెక్టర్‌ను అక్కడికక్కడే ఆదేశించారు.

**వక్రీకరణ ఇలా..**సీఎం ఆ ఇంటి నుంచి బయటకు వస్తుండగా, ఎదురుగా ఉన్న మరో ఇంటి వద్ద ఒక మహిళ తన చదువుకున్న కుమారుడికి ఉద్యోగం ఇప్పించాలని కోరారు. అయితే కొందరు ఈ రెండు వేర్వేరు సంఘటనలను కలిపి, 'చదువుకున్న యువకుడికి ఆటో కొనిపెడతారట' అంటూ అపహాస్యం చేస్తూ వీడియోలను ఎడిట్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని లోకేష్ తెలిపారు. గతంలోనే ఈ అంశంపై ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం ద్వారా వివరణ ఇచ్చామని, అయినా మళ్లీ అదే అంశంపై దుష్ప్రచారం చేయడం దురుద్దేశపూర్వకమని ఆయన అన్నారు. వీడియోలను తప్పుడు అర్థం వచ్చేలా ఎడిట్ చేసి ప్రచారం చేయడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

# బాలికపై లైంగికదాడి కేసు

ఈ కేసును ఉపసంహరించుకోవాలని బాధితురాలిని పోలీసులు బెదిరించడం ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. బాలికకు అండగా ఉండాల్సిన పోలీసులే ఇలా చేస్తే ఎలా? అని న్యాయస్థానం మందలించింది. 'ఫిర్యాదు వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని చెప్పడానికి సిగ్గుగా అనిపించడం లేదా' అని డీఎస్పీని హైకోర్టు ప్రశ్నించింది. రాజకీయ కారణాలు ఉన్నాయని మీరు ఎలా చెబుతారు. దేవుడు మీకేమైనా దివ్య దృష్టి ఇచ్చాడా? అని నిలదీసింది. రాజకీయ కారణాలా లేక ఇతర కారణాలా అనేది సంబంధిత కోర్టు తేలుస్తుందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. రాజకీయ ఒత్తిళ్లు తట్టుకోలేకుంటే రాజీనామా చేసి వెళ్లిపోవాలని డీఎస్పీపై కోర్టు మండిపడింది. డీఎస్పీ వివరణ సంతృప్తికరంగా లేదని కేసు రికార్డులతో తమ ముందు హాజరు కావాలని జిల్లా ఎస్పీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# ఏపీ లిక్కర్ స్కామ్ నిందితులకు ఏసీబీ కోర్టులో చుక్కెదురు.. బెయిల్ పిటిషన్లు డిస్మిస్!

### ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్పలకు ఏసీబీ కోర్టులో నిరాశ

### రెగ్యులర్ బెయిల్ పిటిషన్లను డిస్మిస్ చేసిన కోర్టు

### ఈ కేసులో పలువురు నిందితులకు ఇప్పటికే రెగ్యులర్ బెయిల్ మంజూరు

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితులకు చుక్కెదురైంది. ఒకవైపు వీరి నివాసాల్లో ఈడీ సోదాలు జరుగుతుండగానే, మరోవైపు న్యాయస్థానంలో కూడా వారికి ఊరట లభించకపోవడం గమనార్హం. మద్యం కుంభకోణం కేసులో నిందితులుగా ఉన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయ రెడ్డి, మాజీ సీఎం జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్పలకు విజయవాడ ఏసీబీ కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వీరు దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్లపై విచారణ చేపట్టిన ధర్మాసనం, ఇరువర్గాల వాదనలు విన్న అనంతరం వాటిని డిస్మిస్ చేసింది. ఈ కేసు విచారణ కీలక దశలో ఉన్నందున, నిందితులకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్న ప్రాసిక్యూషన్ వాదనతో కోర్టు ఏకీభవించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే పలువురు నిందితులు రెగ్యులర్ బెయిల్ పొందినప్పటికీ, ఈ ముగ్గురికి మాత్రం న్యాయస్థానం నుంచి ఆశించిన ఫలితం దక్కలేదు.

# తదుపరి డిజిపిగా సివి ఆనంద్ ?

తెలంగాణ నూతన డీజీపీగా సీవీ ఆనంద్‌ను నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెల 30న ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పదవీ విరమణ చేయనున్నారు. ఆ తర్వాత సీవీ ఆనంద్ మే మొదటి వారంలో బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్ ఉన్నారు. తాజాగా జరిగిన బదిలీల్లో ఆ స్థానంలో శిఖా గోయల్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆనంద్ డిజిపిగా నియాకం ఖరారైనట్లేనని భావిస్తున్నారు.

# ఆర్టీసీ సమ్మెలపై ప్రభుత్వం సానుకూలం

### సమ్మెపై జెఎసితో మంత్రుల చర్చలు

### ఆర్టీసీని బలోపతేం చేద్దామన్న భట్టి

ఆర్టీసీ సమ్మెపై చర్చలు కొలిక్కి వచ్చినట్లేనని భావిస్తున్నారు. ప్రభుత్వం కూడా కార్మికుల పట్ల సానుకూలతతో ఉన్నట్లు సమాచారం. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ కొనసాగుతోంది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి విషాదకర ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.ఆర్టీసీని మనం బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది. బీఆర్ఎస్ పాలనలో ఆర్టీసీ చిన్నాభిన్నమైంది. అప్పటి పాలకులు ఎంత కఠినంగా వ్యవహరించారో మీకందరికీ తెలుసు. గత పాలకుల మాదిరిగా మేము వ్యవహరించబోం. ఆర్టీసీకి సంబంధించిన పాలన, విధానపరమైన నిర్ణయాలపై చర్చిద్దాం. కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించు కుందామని భట్టి అన్నారు. మొత్తం 32 డిమాండ్లను జేఏసీ నేతలు మంత్రుల ముందు ఉంచారు. ఇప్పటికే 29 డిమాండ్లపై సానుకూలంగా ఉన్నామని మంత్రి పొన్నం ప్రకటించిన నేపథ్యంలో.. మూడు కీలక డిమాండ్లపై మంత్రులు, జేఏసీ నేతలు చర్చిస్తున్నారు. ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాలకు గుర్తింపు, పీఆర్సీపై చర్చలు కొనసాగుతున్నాయి. ఆర్టీసీ బోర్డు పరిధిలోని సమస్యలను యాజమాన్యం, ఉద్యోగులు పరిష్కరించుకోవాలని.. ప్రభుత్వ పరిధిలోని అంశాలను పరిష్కరిస్తామని మంత్రులు తెలిపారు.

# అన్నదాత సుఖీభవ ఎందరికి అందించారు

## రైతులను కూడా మోసం చేస్తున్న ప్రభుత్వం

'అన్నదాత సుఖీభవ' పథకం కింద ఎంతమందికి లబ్ది చేకూరిందో ప్రభుత్వం లెక్కలు చెప్పడం లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. ఇక్కడా అబద్దాలే చెబుతున్నారని రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులను కూడా మోసం చేశారని ఆరోపించారు. ముఖ్యంగా . వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రైతులు అత్యంత కీలకమని సజ్జల పేర్కొన్నారు. పార్టీ పేరులోనే 'రైతు' అనే పదం ఉందని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టిలో వ్యవసాయ రంగానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. రైతు విభాగాన్ని మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలని, రైతాంగ సమస్యలపై ఎప్పుడైనా పోరాటానికి సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని సజ్జల విమర్శించారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో చిక్కుకుపోయిందని, దళారులు మరియు అధికార పార్టీ నేతలు కలిసి రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ జగన్ పాలనలో రైతాంగ సమస్య ఏది వచ్చినా పరిష్కరించామని సజ్జల తెలిపారు. కరోనా సమయంలో కూడా రైతుభరోసా నిధులు అందించామని చెప్పారు. రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని గుర్తు చేశారు. రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో మంత్రి అచ్చెన్నాయుడు సింగపూర్‌లో పర్యటిస్తున్నారని సజ్జల విమర్శించారు. రైతాంగ సమస్యలను పక్కనపెట్టి ఇతర అంశాలపై మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై గట్టిగా పోరాడాలని సజ్జల పిలుపునిచ్చారు. రైతులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# తిరుమలలో శ్రీవారి సేవా కార్యక్రమాలు

## భక్తులకు సేవలు అందించే వారికి ముందస్తు శిక్షణ

కలియుగ వైకుంఠం తిరుమలలో శ్రీవారి సేవ కార్యకలాపాలపై అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవారి సేవకులకు సేవల కేటాయింపు, భక్తులకు సేవలు అందించే విధానంపై ముందస్తు శిక్షణ, సంబంధిత విభాగాల సిబ్బంది సేవకులతో నడుచుకోవాల్సిన విధానం, సేవకుల నుండి ఫిర్యాదులు అందితే తక్షణ పరిష్కారం వంటి అంశాలపై సమావేశంలో సమీక్షించారు. శ్రీవారి సేవకుల నుండి అత్యుత్తమ సేవలను భక్తులకు అందించడంలో భాగంగా సేవ అనంతరం సంబంధిత సేవకుల అభిప్రాయాలను, అనుభవాలను పరిగణలోకి తీసుకోవాలని.. ఏమైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు వెంకయ్య చౌదరి. సేవకుల పనితీరును సమర్థత ఆధారంగా రేటింగ్ చేసే విధానం పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. సేవకుల ఫిర్యాదుల పరిష్కారం కోసం కేంద్రీకృత గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రత్యేక ఫిర్యాదు నంబర్ ద్వారా తక్షణ పరిష్కార వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించారు. సంబంధిత విభాగాలు సేవకులకు బాధ్యతలపై స్పష్టత ఇవ్వాలని, శ్రీవారి సేవకుల సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు వెంకయ్య చౌదరి. సత్సంగ కార్యక్రమాల్లో ప్రముఖ సంగీత విద్వాంసులు, ఆధ్యాత్మిక వక్తలను ఆహ్వానించి సేవాభావం, క్రమశిక్షణ పెంపొందించేలా శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. తిరుమలలో రద్దీ ప్రాంతాల్లో ఆచరణ నియమాలు, నైతిక, ఆధ్యాత్మిక విలువలను తెలియజేసే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు, సేవకులు, ఉద్యోగుల మానసిక ప్రశాంతత కోసం హీలింగ్ సెంటర్ ఏర్పాటుకు చేయాలని..రిటైర్డ్ సీనియర్ అధికారులను శ్రీవారి సేవ పర్యవేక్షకులుగా వినియోగించే అంశంపై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# కృష్ణా తీరాన సింగపూర్ మెరుపులు... మెరీనా బ్యారేజీని పరిశీలించిన ఏపీ మంత్రులు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఆధునిక హంగులతో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా సింగపూర్ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రుల బృందం, అక్కడి ప్రసిద్ధ మెరీనా బ్యారేజీని సందర్శించి అధ్యయనం చేసింది. వరద నియంత్రణ, నీటి సరఫరా, పర్యాటకాన్ని ఒకేచోట మేళవించిన ఈ బృహత్తర ప్రాజెక్టు నిర్మాణ శైలిని, నిర్వహణ విధానాలను మంత్రులు క్షుణ్ణంగా పరిశీలించారు.తమ సింగపూర్ పర్యటనలో నాలుగో రోజు హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రులు అచ్చెన్నాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్ తదితరులు మెరీనా బ్యారేజీని సందర్శించారు. పర్యావరణానికి హాని కలగకుండా నీటి సమస్యలను అధిగమించడం, గ్రీన్ రూఫ్ వంటి కట్టడాలతో దీనిని ఒక పర్యాటక కేంద్రంగా ఎలా తీర్చిదిద్దారనే విషయాలను నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ సిటీస్ డైరెక్టర్ ఖూ టెంగ్ చై మంత్రుల బృందానికి వివరించారు. ఈ పర్యటన అనంతరం హోంమంత్రి అనిత స్పందిస్తూ, మెరీనా బ్యారేజ్ ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని తెలిపారు. అమరావతి రాజధాని ప్రాంతంలో, కృష్ణా నది తీరాన కూడా ఇటువంటి ఆధునిక అభివృద్ధి నమూనాలను అమలు చేసే అవకాశాలపై తమ బృందం చర్చించినట్లు వెల్లడించారు.



# పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో విజయం బీజేపీదే

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం బీజేపీదే అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మొదటి దశ ఎన్నికల్లో 152 స్థానాలకు గాను బీజేపీ 110కి పైగా సీట్లు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో ఉన్న ఆయన కోల్‌కతాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమన్నారు. రెండో దశలోనూ తామే ఎక్కువ సీట్లు నెగ్గుతామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బీజేపీనే అంటూ ప్రకటించారు. మమతా బెనర్జీ, టీఎంసీ ప్రభుత్వానికి ఘోర పరాజయం తప్పదని హోంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. అందుకు మొదటి దశలో 92.88 శాతం ఓటింగ్ నమోదు కావడమే నిదర్శనమన్నారు. బెంగాల్ ఓటర్లు అభివృద్ధిని ఎంచుకున్నారని తొలి దశ ఎన్నికలతో స్పష్టమైందని చెప్పుకొచ్చారు. బెంగాల్‌లో మార్పు కోసం ప్రజలు ఉత్సాహంగా ఓట్లు వేశారన్నారు. మహిళల రక్షణ బీజేపీ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అవినీతిపరులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. బెంగాల్‌లో బీజేపీ, పార్టీ అభ్యర్థులు తమ అంచనాలకు తగినట్లుగా పని చేశారని కితాబిచ్చారు. మరోవైపు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించారంటూ ఎన్నికల సంఘం, స్థానిక పోలీసులు, భద్రతా దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. చాలా కాలం తర్వాత ఒక్కరి ప్రాణం కూడా పోకుండా జరిగిన బెంగాల్ ఎన్నికలు ఇవేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా

పేర్కొన్నారు. కాగా, ఈనెల 23న పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. తమిళనాడులో 234 స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరగ్గా.. పశ్చిమ బెంగాల్‌లో మాత్రం తొలి దశలో 152 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మిగిలిన 142 స్థానాలకు ఏప్రిల్ 29న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెల్లడిస్తారు.

# ఆకర్షణలేని ట్రంప్ గోల్డ్ కార్డు పథకం

స్కీమ్‌ను ప్రారంభించింది. కొత్త స్కీమ్ అమల్లోకి వచ్చి నాలుగు నెలలు కావొస్తున్నా ఇప్పటివరకూ కేవలం ఒక్కరికే గోల్డ్ కార్డు దక్కింది. ఈ విషయాన్ని అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హొవార్డ్ లుట్నిక్ పేర్కొన్నారు. అమెరికా కాంగ్రెస్ (చట్టసభలు) కమిటీకి ఈ వివరాలను గురువారం ఆయన వెల్లడించారు. గోల్డ్ కార్డు కావాలనుకునే విదేశీయులు 1 మిలియన్ డాలర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు అదనం. అయితే, ఈ స్కీమ్‌కు డిమాండ్ అద్భుతంగా ఉందని మొదట్లో లుట్నిక్ చెప్పుకొచ్చారు. ఏకంగా 1.3 బిలియన్ డాలర్ల విలువైన వాటిని జారీ చేశామని అప్పట్లో అన్నారు. ఇందుకు భిన్నంగా ఆయన కేవలం ఒక్క గోల్డ్ కార్డును మాత్రమే జారీ చేశామని తాజాగా పేర్కొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, వందల సంఖ్యలో గోల్డ్ కార్డు దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని లుట్నిక్ కాంగ్రెస్ కమిటీకి చెప్పారు. వీసా కోసం జనాలు క్యూకట్టారని కూడా లుట్నిక్ అన్నారు. అధికారులు ఈ మధ్యనే పూర్తి స్థాయి వ్యవస్థను ఏర్పాటు చేశారని, ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని కూడా చెప్పారు. ట్రంప్ ప్రభుత్వం ఈ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద ఎంపికైన వారికి కేవలం ఐదేళ్లల్లోనే పౌరసత్వానికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లభిస్తుంది.

# ఆపరేషన్ లోటస్...

### రాఘవ్ చద్దా నేతృత్వంలో ఏడుగురు ఎంపీలు ఆప్‌ను వీడటంపై తీవ్ర దుమారం

### ఇది బీజేపీ కుట్రేనని, పంజాబ్‌లో 'ఆపరేషన్ లోటస్' అమలు చేశారని ఆప్ ఆరోపణ

### పార్టీ వీడిన వారిని ద్రోహులుగా అభివర్ణించిన ఆప్ నాయకత్వం

### పంజాబీలకి బీజేపీ మరోసారి వెన్నుపోటు పొడిచిందన్న అరవింద్ కేజ్రీవాల్

### ఈ కుట్రను అమలు చేయడానికి రాఘవ్ చద్దాను అమిత్ షా వాడుకున్నారని ఆరోపణ

రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా నేతృత్వంలో ఏడుగురు పార్లమెంట్ సభ్యులు పార్టీని వీడటం ఆమ్ ఆద్మీ పార్టీలో (ఆప్) పెను దుమారం రేపింది. పార్టీ మారుతున్న వారిపై ఆప్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. వారిని 'ద్రోహులు'గా అభివర్ణిస్తూ, పంజాబ్ ప్రజలు ఈ వెన్నుపోటును ఎప్పటికీ మర్చిపోరని, క్షమించరని స్పష్టం చేసింది. ఈ మొత్తం వ్యవహారం వెనుక బీజేపీ హస్తం ఉందని ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నుంచి పంజాబ్ సీఎం భగవంత్ మాన్ వరకు అందరూ ఆరోపించారు. "పంజాబీలకి బీజేపీ మరోసారి వెన్నుపోటు పొడిచింది" అని కేజ్రీవాల్ ఒకే వాక్యంలో తీవ్రంగా వ్యాఖ్యానించారు. రాజ్యసభలో ఆప్ నేత సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల ముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో బీజేపీ 'ఆపరేషన్ లోటస్'ను అమలు చేసిందని సంచలన ఆరోపణలు చేశారు. పార్టీ మారిన ఎంపీలను 'ద్రోహులు'గా పేర్కొంటూ, "ఆమ్ ఆద్మీ పార్టీకి, పంజాబ్ ప్రజలకు ఎప్పుడు ద్రోహం జరిగినా, ప్రజలు దానికి తగిన బుద్ధి చెప్పారు. ఈ ద్రోహానికి, మోసానికి కూడా పంజాబ్ ప్రజలు సరైన సమాధానం ఇస్తారు" అని సంజయ్ సింగ్ అన్నారు. "పంజాబ్ రైతులకు వ్యతిరేకంగా మూడు వివాదాస్పద వ్యవసాయ చట్టాలు చేసిన పార్టీలో చేరి నిజాయతీ కోసం పోరాడతారా? రైతుల హత్య కేసులో నిందితుడిగా ఉన్న కేంద్ర మంత్రి కొడుకు ఉన్న పార్టీలోకి వెళతారా?" అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ఇది అత్యంత నీచమైన ద్రోహం, మోసం అని ఆప్ అధికార ప్రతినిధి అనురాగ్ దండా వ్యాఖ్యానించారు. మరోవైపు, ఆప్ పంజాబ్ యూనిట్ ప్రధాన కార్యదర్శి బల్తేజ్ పన్నూ మాట్లాడుతూ... కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించి ఆప్‌ను బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ ప్రణాళికను అమలు చేయడానికి రాఘవ్ చద్దాను అమిత్ షా ఒక 'సాధనంగా' వాడుకున్నారని ఆయన పేర్కొన్నారు.

# గొడ్డలి పార్టీతో జాగ్రత్త సుమా

పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ పథకాల వంటి అంశాలపై సీఎం చంద్రబాబు మార్గనిర్దేశర చేశారు. ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దుతామని... కేడర్ దాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. సమకాలీన రాజకీయాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సీఎం దిశానిర్దేశర చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా వైసీపీ చేస్తున్న అరాచకాలను వివరించారు. ప్రస్తుత పరిణామాల్లో క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సిన పరిస్థితి వచ్చిందనే విషయాన్ని నిరంతరం గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఇటీవల జరిగిన పెద్ద దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు బరితెగింపు వంటి అంశాలను ప్రస్తావించారు. తన జీవితంలో ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాను తప్ప... నేరగాళ్లతో ఏనాడూ పోరాడలేదని.. ఇది తనకు కొత్తగా ఉందని తెలిపారు. వైసీపీ సోషల్ సైకోలతో తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ లాంటి పార్టీని తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని ఎద్దేవా చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని గొడ్డలి పార్టీ ఎమ్మెల్సీ హత్య చేశారని.. కోర్టులో సాక్ష్యం చెప్పినవారిని కూడా బెదిరించారని ధ్వజమెత్తారు. గొడ్డలి పార్టీ చేసే అరాచకాలను అనునిత్యం ప్రజలకు కేడర్ వివరిస్తూనే ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. అవకాశాలను ఉపయోగించుకుని కార్యకర్తలు నాయకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మంచి చేస్తే ప్రజలు నిరంతరం గుర్తుంచుకుంటారని వ్యాఖ్యానించారు. సుదీర్ఘ కాలం అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ఉద్ఘాటించారు. 2019లో వైసీపీ గెలిచాక ఏపీలో అభివృద్ధి జరగలేదని ప్రస్తావించారు. తనను అరెస్టు చేసినా, పార్టీని ఇబ్బంది పెట్టినా కార్యకర్తలను కాపాడుకున్నానని స్పష్టం చేశారు. రాజకీయాలను దాటి సామాన్య ప్రజలను కూడా జగన్ హయాంలో ఇబ్బందులకు గురి చేశారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. 2019–24 మధ్య జరిగిన విధ్వంసాన్ని ప్రజలకు నిత్యం గుర్తు చేయాలని అన్నారు. మనం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించడంతోపాటు.. కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం పడే కష్టలను ప్రజలకు వివరించాలని సూచించారు. టీడీపీలో కార్యకర్తలే అధినేతలని.. పార్టీ కూడా కార్యకర్తలను అలాగే గౌరవిస్తోందని స్పష్టం చేశారు. అన్యాయం జరిగిందని జగన్ రెడ్డి పరామర్శకు వెళ్తారని... కార్యకర్తలను కార్ల కింద తొక్కించి చంపేస్తారని... కానీ తన కారు కింద పడిపోయిన కార్యకర్తను మాత్రం ఎందుకు పరామర్శించరని ప్రశ్నించారు. కడపలో సొంత పార్టీ కార్యకర్తనే హత్య చేశారని ఆరోపించారు. కడప డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కలిసి ప్రభుత్వ భూములను దోపిడీ చేశారని ఆగ్రహించారు. పంపకాల్లో విభేదాలు రావడంతో దస్తగిరి అనే వైసీపీ కార్యకర్తను చంపేశారని సీఎం చంద్రబాబు ఆరోపించారు. వాళ్ల అనుచరులను వాళ్లే చంపుకుని నేరం తమపై నెట్టేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలయ్యేదాకా మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యను వాడుకున్నారని... అధికారంలోకి వచ్చాక న్యాయం చేయాలని జగన్ చెల్లెలు వైఎస్ సునీతారెడ్డి అడిగితే సైలెంట్‌గా ఉండమని ఆమెను కూడా బెదిరించారని ఆగ్రహించారు. ఆస్తి విషయంలో తల్లి, చెల్లిపై ఎవరైనా కోర్టుకు వెళ్తారా..? అని మండిపడ్డారు.

# నంద్యాల నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి






**మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం**

**పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 24 ( నంది పత్రిక )** నంద్యాల నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు నంద్యాల పట్టణ మునిసిపల్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ , పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారులతో కలిసి తాగునీటి పరిస్థితిపై మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో తాగునీటి లభ్యతపై మంత్రి ఫరూక్ శాఖల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా పైపులైన్ల లీకేజీలు లేదా మోటార్ల మరమ్మతులు ఉంటే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ మరియు మున్సిపల్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, శివారు ప్రాంతాలకు సైతం నీరు అందేలా చూడాలని ఆదేశించారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరాకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని తహసీల్దార్, ఆర్డీఓ మరియు ఎంపీడీఓలను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా మాట్లాడుతూ తాగునీటి సమస్యలపై ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పట్ల అధికారులు తక్షణమే స్పందించాలని తెలిపారు .

నిధుల కొరత లేకుండా చూస్తామని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నంద్యాల ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓలు, ఆర్‌డబ్ల్యూఎస్ మరియు పబ్లిక్ హెల్త్ ఈఈలు, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## శనివారం 2026 పాలిసెట్ ప్రవేశ పరీక్షలు.



**బేతంచెర్ల ఏప్రిల్ 24 ( నందిపత్రిక )** బేతంచెర్ల పట్టణంలో శనివారం నాడు 2026 పాలిసెట్ పరీక్షలు జరుగుతాయని,బేతంచర్ల మండల నుంచి 562 మం ది విద్యార్థులు పాలిసెట్ రాస్తారని,అందుకొరకై పట్టణంలో మూడు పరీక్షలు కేంద్రాలను కేటాయించారు. పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (శేషారెడ్డి హై స్కూల్). ఎస్ టి.అన్నియన్స్ మీడియం ఇంగ్లీష్ స్కూల్, సుమెద ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు, ఉదయం 11 గంటల నుంచి1:00 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్ష కేంద్రాలను,డిస్టిక్ అబ్జర్వర్ నాగేశ్వరరావు, టౌన్ అబ్జర్వర్ హేమంత్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చక్రవర్తి, శుక్రవారం నాడు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం నాడు పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 11 గంటలకు లోపే పరీక్షలు హాజరు కావాలని,11 గంటల తర్వాత పరీక్షకు అనుమతించరని, తప్పనిసరిగా హాల్ టికెట్ వెంట తీసుకొని రావాలయునని తెలి యజేశారు. అత్యవసర సమాచారం కొరకు 99599 31461మరియు 99857 67321 ఫోన్ నంబర్లను సంప్రదించాలని వారు తెలియజేశారు.

## 73 వ జాతీయ పంచాయితీ రాజ్ దినం.




**బేతంచెర్ల ఏప్రిల్ 25 ( నందిపత్రిక ).**73 వ జాతీయ పంచాయతీ రాజ్ దినం సందర్భంగా, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగ భూషణం రెడ్డి అధ్యక్షతన ఎంపీడీఓ ఫజుల్ రహమాన్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ,ఎంపీడీఓ లు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై చర్చించడం జరిగింది.గ్రామ ప్రజల సమస్యలు, అభివృద్ధి పనులు మరియు ప్రభుత్వ పథకాల అమలు గురించి వివరంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలోమండల స్థాయి అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

## ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసిన విద్యార్థి నేతలు.. అభివృద్ధిపై చర్చ



**బద్వేల్, ఏప్రిల్ 24 (నంది పత్రిక):**బద్వేల్ పర్యటనలో భాగంగా వైయస్ అవినాష్ రెడ్డిను కడప జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు చాపాటి సాయి నారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలు, విద్యార్థులకు సంబంధించిన అంశాలు మరియు ప్రాంత అభివృద్ధి పనులపై చర్చించారు. బద్వేల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని నాయకులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని ఎంపీ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ భేటీ ద్వారా ప్రాంత అభివృద్ధికి సహకారం మరింత పెరుగుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అనంతబాబు ఇన్ని రోజులూ జగన్ ప్యాలెస్‌లోనే తలదాచుకున్నాడు: సానా సతీష్

మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇటీవల చేస్తున్న వ్యాఖ్యలు రాష్ట్ర పారిశ్రామిక వాతావరణాన్ని దెబ్బతీసి, అభివృద్ధికి పెను ముప్పుగా మారుతున్నాయని టీడీపీ రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న పారిశ్రామికవేత్తల్లో గందరగోళం సృష్టించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. శుక్రవారం గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

## దోమల నియంత్రణ “ ఫ్రైడే డ్రైడే “తోనే సాధ్యం

### టి. నరసింహా రెడ్డి సబ్ - యూనిట్ ఆఫీసర్



**బద్వేల్, ఏప్రిల్ 24 (నంది పత్రిక ):**దోమల నియంత్రణ ప్రజల అందరి భాగస్వామ్యం తోనే సాధ్యం అవుతుందని, ప్రతి ఇంటిలో ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తే, దోమలు అభివృద్ధి చెందకుండా నివారించ వచ్చు అని, దోమ తెరలు వాడటం శ్రేయస్కరమని మలేరియా సబ్ యూనిట్ అధికారి టి. నరసింహా రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. బద్వేల్ మండలంలో ఎతిరాజుపెల్లె శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని తనిఖీ చేయడం జరిగింది. వైద్య సిబ్బంది ఇల్లులు తిరిగి బానలు, ఫ్రిజ్జులు, డ్రమ్ములు, టైర్లను, కూలర్స్ ను పరిశీలించారు. పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు. కాచి వడగట్టిన నీటిని త్రాగాలని సూచించారు. వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి, వేల రూపాయలు పోగొట్టుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా నరసింహా రెడ్డి మాట్లాడుతూ, దోమల వలన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా, మెదడువాపు వ్యాధులు వస్తాయన్నారు. ఏ జబ్బులు వచ్చిన భయపడవలసిన అవసరం లేదన్నారు. నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారన్నారు. 104, విలేజ్ హెల్త్ క్లినిక్ లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిలో ప్రతి ఒక్కరూ వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ధోమ!! ఎంత కంత్రీ ధానివే అటు పక్కా ఉంటావు ఇటు పక్కా ఉంటావు చటుక్కున కాటేసి సటు క్కున పోతావు అనే పాటను పాడి నరసింహా రెడ్డి పలువురిని అలరింపజేసారు.ఈ కార్యక్రమం లో హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్ రావు , ఏ.ఎన్.ఎం మహాలక్ష్మి వైద్యసిబ్బంది ప్రజలు పాల్గోనడం జరిగింధి



## చెత్తాచెదారంతో నిండిపోయిన కాలనీ.

**బేతంచెర్ల ఏప్రిల్ 25 ( నంది పత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని దుర్గా పేట కాలనీలోని ప్రధాన రహదారిలో, ఎటు చూసినా చెత్తాచెదారంతో పేరుకుపోయింది. దీంతో దోమల బెడద ఎక్కువయ్యిందని,అంటు వ్యాధులు ప్రబులుతున్నాయని,కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దళిత కాలనీ ఐన దుర్గా పేట కాలనీలో చాలా రోజుల నుండి కాలువలు తీయక పోవడంతో చెత్తాచెదారంతో కాలువలు అన్ని నిండిపోయాయి. మురుగు నీరంతా రోడ్డ్పుకి పైకి వచ్చి, రోడ్డంతా చెత్తాచెదారంతో దర్శనమిస్తోంది. కాలువలు శుభ్రం చేసినప్పటికినీ,అక్కడి చెత్త తరలించక పోవడంతో, ఆ చెత్తంతా తిరిగి కాలువలతో నిండిపోయిందని, దుర్గంధం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా శానిటేషన్ ఆఫీసర్లు చొరవ చూపి, తమ కాలనీని శుభ్రం చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.





## స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా మర్రిపాడులో చెత్త బండ్ల పంపిణీ

### 24 పంచాయతీలకు 26 ట్రై సైకిళ్లు



**మర్రిపాడు, ఏప్రిల్ 24 నంది పత్రిక :** స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మర్రిపాడు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ఆవరణంలో చెత్త సేకరణ ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండల అభివృద్ధి అధికారి నాగేశ్వరప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరికట్లజనార్ధన్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి 24 పంచాయతీలకు గాను 26 చెత్త బండ్లను పారిశుధ్య కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో ఇంటి చెత్త సేకరణను మరింత పటిష్టం చేసి స్వచ్ఛ ఆంధ్ర సాధించడమే లక్ష్యంగా ఈ ట్రై సైకిళ్లను అందజేసినట్లు అధికారులు తెలిపారు.

## అర్హులైన పాత్రికేయులందరికీ టిడ్కో గృహాలు

### - మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 24 ( నంది పత్రిక. )** నంద్యాల పట్టణంలోని అర్హత కలిగిన పాత్రికేయులందరికీ సొంత ఇంటి కల నెరవేరుస్తామని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు మరియు నంద్యాల నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు . పట్టణంలోని అయ్యలూరు మరియు ఎస్.ఆర్.బి.సి ప్రాంతాల్లో నిర్మించిన టిడ్కో గృహాలను పాత్రికేయులకు కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు . శుక్రవారం నంద్యాల మున్సిపాలిటీ నందు జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ విలేకరులతో మాట్లాడుతూ సమాజ హితం కోసం నిరంతరం శ్రమించే పాత్రికేయుల సంక్షేమానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గతంలోనే పాత్రికేయుల గృహ వసతిపై ఇచ్చిన హామీ మేరకు, ప్రస్తుతం అందుబాటులో ఉన్న టిడ్కో ఇళ్లను వారికి కేటాయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అయ్యలూరు మరియు ఎస్.ఆర్.బి.సి కాలనీల్లో ఉన్న గృహాలు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల మేరకు అర్హులైన ప్రతి పాత్రికేయునికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు . ఈ సువర్ణ అవకాశాన్ని పాత్రికేయులందరూ సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి ఫరూక్ కోరారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని, నంద్యాల అభివృద్ధిలో మీడియా పాత్ర కీలకమని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ కొనియాడారు.

## ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించండి.

### ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 24,నంది పత్రిక** నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి రోజు నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించి, ప్రజలకు సురక్షితమైన నీరు అందించాలని ఇంచార్జి కమిషన్ శారదా దేవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని తాతయ్యగుంట, మల్లయ్యకుంట కట్ట, గోదాదేవి మార్గం, అంకురా రోడ్డు తదితర ప్రాంతాలను ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, హెల్త్ అధికారులతో కలసి ఇంచార్జి కమిషనర్ పరిశీలించారు. కాలువల్లో చెత్త ఎక్కువగా ఉందని, నీరు తగినన్ని సరఫరా చేయాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ వేసవిలో నీటి అవసరం ఎక్కువగా ఉంటుందని, ప్రజలకు సరిపడేన్ని నీరు సరఫరా చేయాలని తెలిపారు. అలాగే ప్రతి రోజు నీటి సాంద్రత పరీక్షలు చేయాలని తెలిపారు. రుతుపవనాల వల్ల వర్షాలు రానున్నాయని కాలువల్లో ఎక్కడా మురుగునీరు నిలవకుండా సిల్ట్ తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో ఉన్న చెత్తను తొలగించి, ప్లాట్ వారికి నోటీసులు ఇచ్చి, నగదు వసూలు చేయాలని సూచించారు. గంగమ్మ ఆలయం వద్ద పారిశుధ్య పనులను పరిశీలించి, జాతరలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. స్వీయ గణన వేగవంతం చేయాలని సచివాలయం కార్యదర్సులు, సిబ్బందిని ఆదేశించారు. ఇంచార్జి కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ తులసికుమార్, డి.ఈ.లు రాజు, లలిత, ఏసీపీ లు మూర్తి, పార్వతి ప్రియ, రెవిన్యూ అధికారులు, సచివాలయ, పారిశుధ్ధ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# ఆటో నగర్ వాసులకు అండగా ఉంటా..



**మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి.**
**ఆటో నగర్ స్థలాల అక్రమాలు బయటపెట్టేందుకు భూమా ఫోకస్.**
**ఆటో నగర్లోని ఓ వర్గం స్థలాల అక్రమాలపై భూమా దృష్టికి.**
**ఆటో నగర్ స్థలాలు గోల్మాల్ జరిగాయని ఆర్డీఓ విచారణలో బట్టబయలు.**
**జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లిన ఆర్డీఓ.**
**ఆటో నగర్ వాసులకు ఇవ్వకుండా ఇతర వ్యక్తులకు స్థలాలు విక్రయించారు.**
**ఆటో నగర్ జమా ఖర్చులు,కేటాయింపులు శ్వేత పత్రం విడుదల చేయండి.**
**వైసిపి మాజీ కౌన్సిలర్స్ కు ఎన్ని ఎకరాలు కట్టబెట్టారు.**
**బాధితులకు న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటాను.**
**మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి హామీ.**

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 24 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణ శివారులోని ఆటో నగర్ స్థలాల వివాదం మరో సారి రచ్చకెక్కింది.ఆటో నగర్ కార్మికులకు స్థలాలు ఇవ్వకుండా ఇతర వ్యక్తులకు స్థలాలు విక్రయించి ఆటో నగర్ అసోసియేషన్ నాయకులు ఇష్టారాజ్యంగా మారిందని ఓ వర్గం నాయకులు ఆరోపిస్తున్నారు.రాజకీయ పార్టీలు అధికారంలో ఉంటే ఆ పార్టీల్లో కి చేరి నాయకుల అండదండలు చూసుకొని మాకు అన్యాయం చేశారని వాపోయారు.నేతలకు కోట్లాది రూపాయలు ముట్టచెపుతూ,పుట్టినరోజు,జనవరి ఫస్ట్ కు ప్రచారాలకు ఆటో నగర్ కు సంబంధించిన డబ్బు మంచి నీళ్లలా ఖర్చుపెడుతున్నారని ఆరోపించారు.వైసీపీ కి చెందిన ఇద్దరు మాజీ కౌన్సిలర్లకు ఆటో నగర్ కు సంబంధించిన కొన్ని ఎకరాలు ఎలా రిజిస్ట్రేషన్ చేయించారని ప్రశ్నిస్తున్నారు.గతంలో ఆర్డీఓ విచారణ చేసిన సమయంలో కూడా అక్రమాలు జరిగినట్టు చెప్పారని కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి బాధితులకు న్యాయం చేస్తామని చెప్పారని పేర్కొన్నారు.భూమా శోభానాగిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆటో నగర్ లో ఉన్న భూమా దంపతులకు పూలమాలలు వేయడానికి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి రావడంతో ఆటో నగర్లోని ఓ వర్గం ఆటల గోల్మాల్ జరిగిందని న్యాయం చేయాలని వేడుకున్నారు.వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణంలో 30 ఏళ్ల క్రితం మెకానికులు చాలా మంది ఆర్టీసీ బస్టాండ్ నుంచి పొగాకు కంపెనీ వరకు అటు,ఇటు చిన్న ,చిన్న మెకానిక్ షెడ్లు ఏర్పాటుచేసుకున్నారు.ఆర్టీసీ బస్ స్టాండ్,మార్కెట్ కు వెళ్ళే లారీలు అధికంగా ఈ ప్రాంతం నుంచే వెళతాయి.మెకానిక్ దుకాణాల్లో పని చేస్తున్న సిబ్బంది అటు,ఇటు తిరగడం వల్ల తరచూ ప్రమాదాలు జరిగి ఎందరో రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడ్డారు.కళ్ళ ముందు చేతికి వచ్చిన వారు చనిపోతుండడంతో అందరూ ఒక సమావేశం ఏర్పాటుచేసుకుని శాశ్వత పరిష్కారం కోసం అప్పటి ఎంపీ భూమా నాగిరెడ్డి వద్దకు వెళ్లి సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు.వారికి అభయం ఇస్తూ అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుతో మాట్లాడి ఒప్పించి దాదాపు 45 ఎకరాలలో ఆటో నగర్ ఏర్పాటుకు అంగీకారం తీసుకొచ్చారు.పట్టణ శివారులో ఆటో నగర్ ఏర్పాటు చేసి అప్పటి పరిశ్రమల శాఖా మంత్రి అమర్నాథ్ రెడ్డి తో పూజలు చేయించారు.2000 సంవత్సరంలో ఆటో నగర్ కు సంబంధించిన కమిటీలో ఉన్న అందరికీ వారి,వారి వ్యాపారాల నిమిత్తం పెద్ద షెడ్లు,వాటర్ సర్వీసింగ్,మెకానిక్ షెడ్లు అన్ని ఉండేవిధంగా 5,10,15 సెంట్లు ఇచ్చేవిడంగా మాట్లాడుకున్నట్టు తెలిసింది.ఈ నేపధ్యంలో ఆటో నగర్ అసోసియేషన్ నాయకులు మొదట్లో అందరికీ న్యాయం చేస్తామని చెప్పుకుంటూ వస్తూ ఆ ప్రాంతంలో స్థలాలకు రెక్కలు రావడంతో ఆటో నగర్ కు సంబంధించిన వ్యక్తులకు కాకుండా ఇతర ప్రాంత వ్యక్తులకు స్థలాలు విక్రయిస్తూ వచ్చారు.ఈ విషయాన్ని కొందరు ప్రశ్నిస్తే సరైన సమాధానం ఇవ్వకుండా వారి పలుకుబడితో నోట్లు మూపించేవారు.ఆటో నగర్ కు సంబంధించి ఎంత మంది సభ్యులు ఉన్నారు,ఎవరెవరికి ఎన్ని సెంట్లు కేటాయించారు,ప్రభుత్వం అప్పట్లో ఎన్ని ఎకరాలు కేటాయించింది,ఆటో నగరు కు ఆదాయం ఎంత వస్తుంది,



జామా ఖర్చులు వివరాలు శ్వేతపత్రం ఇవ్వాలని ప్రశ్నించినా నేటికి సమాచారం ఇవ్వడంలేదు.విసిగిపోయిన ఓ వర్గం మరో అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నా జిల్లా రిజిస్టర్ కార్యాలయం మాకు అనుకూలంగా లేకపోవడంతో అక్కడ కూడా వారి అధికారం పనిచేస్తుంది.అసోసియేషన్ నుంచి రిజైన్ చేయరు మాకు ఇవ్వరు అని వాపోయారు.ఈ నేపధ్యంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి కి ఓ వర్గం నాయకులు తమ బాధను ఆయన దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎంపీ దివంగత నేత భూమా నాగిరెడ్డి పేదల కళ్లలో వెలుగు చూడాలని ముఖ్యమంత్రిని ఒప్పించి స్థలాలు ఇప్పించారని గుర్తుచేశారు.ఆటోనగర్ అసోసియేషన్ నాయకులు ఇష్టం వచ్చినట్టుగా స్థలాలు దుర్వినియోగం చేశారని నా దృష్టికి తీసుకొచ్చారన్నారు.ఈ స్థలాల విషయంపై ఆర్డీఓ తో మాట్లాడడంతో ఆటో నగర్ లో స్థలాలు గోల్మాల్ జరిగిందని మా విచారణలో తేలిందని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు.పేదల నోళ్ళు కొట్టి బడాబాబుల స్థలాలు విక్రయించడం నేరమని వీరికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఆటో నగర్ వసూలు కొందరు మాట్లాడుతూ భూమా నాగిరెడ్డి హయంలో మాకు స్థలాలు వచ్చాయని,అప్పట్లో రోడ్లు,కరెంట్ కు 40 లక్షలు మంజూరు చేయించారని,ఆయన రుణం ఎప్పటికీ మరచిపోలేమన్నారు.ప్రస్తుతం ఉన్న అసోసియేషన్ నాయకులు ఎలాంటి జామా ,ఖర్చులు చెప్పకుండా ఉన్నారని,ఇస్తాం వచ్చిన వారికి ఆటలు అమ్ముకొని మా కడుపులు కొట్టారని అన్నారు.ప్రభుత్వాలు ఇవి మారితే ఆ నాయకుల వద్దకు చేరడం ఇస్తాం వచ్చినట్టుగా ఖర్చు పెడతారని ఆరోపించారు.ఇద్దరు వైసిపి మాజీ కౌన్సిలర్స్ కు దాదాపు 4 ఎకరాలు ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు.నాయకులకు లోపాయికారి ఒప్పందాలు ఉన్నాయని అందుకే వారికి న్యాయం జరుగుతుందని అన్నారు.మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాకు అండగా ఉండడం సంతోషంగా ఉందన్నారు.అధికారులు ఇప్పటికైనా ఆటో నగర్ లో జరిగిన అక్రమాలు విచారణ చేసి న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

# కష్టం కాదు.. ఇష్టంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు





**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**
**ఒత్తిడిలకు లోనవక పనితీరు మెరుగుపర్చుకోవాలి**
**ప్రతిరోజు క్షేత్రస్థాయి పర్యటనలు విధిగా భావించాలి**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** విధులను కష్టంగా భావించకుండా ఇష్టంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సిబ్బందికి సూచించారు. పనిపై ఆసక్తి పెంపొందించుకొని సమిష్టిగా ముందుకు సాగాలని, సంస్థను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపే దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. శుక్రవారం ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అధికారులు, సిబ్బందితో నిర్వహించిన ముఖ పరిచయ సమావేశంలో కమిషనర్ ఈ సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భయపెట్టి పనులు చేయించే విధానం తనది కాదని, ఎవరినీ రాని పనులు చేయమని ఒత్తిడి చేయనని స్పష్టం చేశారు. విధులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరూ పెంపొందించుకోవాలని, పనిభారం పెరిగిన సందర్భాల్లో సమిష్టిగా కుటుంబ సభ్యుల్లా పనిచేయాలని సూచించారు. కార్యాలయానికి సమయపాలనతో హాజరవుతూ ఫైళ్లను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని, ప్రతి రోజు ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ఆలస్యం చేయవద్దని స్పష్టం చేశారు.అనంతరం పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య విభాగాల అధికారులతో వేర్వేరు సమావేశాలు నిర్వహించారు. ప్రతి శుక్రవారం ఓపెన్ ఫోరం నిర్వహిస్తామని, ప్లానింగ్ సిబ్బంది రోజువారీగా క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాన్కు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలకు నోటీసులు జారీ చేయాలని, నిర్మాణ దశలోనే నియమాలను కచ్చితంగా అమలు చేయాలని, గ్రీన్ మ్యాట్ తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. డ్రైనేజీ కాలువలపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నిర్మాణాలు పూర్తయ్యాక స్వయంగా పరిశీలించి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీ చేస్తానని స్పష్టం చేశారు.పారిశుద్ధ్య విభాగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ 100 శాతం చెత్త సేకరణ సాధించాలని, ప్రతి వార్డులో 2 మైక్రో పాకెట్లను మోడల్గా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, మరుగుదొడ్ల నిర్వహణ, మరమ్మత్తుల పనులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, ఇంచార్జీ సిటీ ప్లానర్ వై.వెంకటరమణ, ఆర్వోలు స్వర్ణలత, వాజిద్, కార్యదర్శి నాగరాజు, అకౌంట్స్ ఆఫీసర్ రఘునందన్ రావు, మేనేజర్ చిన్నరాముడు, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, సూపరింటెండెంట్లు, విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు పక్కాగా చేపట్టాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**
**హాజరు, డ్రెస్ కోడ్పై తప్పనిసరిగా అమలు**
**నగరంలో 100 శాతం చెత్త సేకరణ లక్ష్యం**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగరంలోని అన్ని శానిటేషన్ డివిజన్ల పరిధిలో పారిశుద్ధ్య పనులు కచ్చితంగా, సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని పేర్కొన్నారు. శుక్రవారం బుధవారపేట, సి.క్యాంపు ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల సందర్భంగా పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి, సిబ్బంది హాజరును తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం 5:15 గంటలకల్లా సిబ్బంది హాజరు ప్రారంభించి, 5:30 గంటలకు విధుల్లోకి వెళ్లాలని ఆదేశించారు. ప్రతి కార్మికుడు తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటించాలని, లేనిపక్షంలో గైర్హాజరు నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఇంటి వద్ద విజిల్ వేయడం, కాలింగ్ బెల్ కొట్టడం ద్వారా చెత్తను తప్పనిసరిగా స్వీకరించి 100 శాతం చెత్త సేకరణ సాధించాలని స్పష్టం చేశారు.అదేవిధంగా గార్గేయపురం, జొహరపురం డంప్యార్డులను పరిశీలించి, గార్గేయపురంలో బయో మైనింగ్ పనులను వచ్చే నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్, ఎంఆర్ఎఫ్ ప్లాంట్ నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు. జొహరపురం డంప్యార్డులో పనులను వేగవంతం చేయాలని సూచించారు. సి & డి వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ను త్వరలో వినియోగంలోకి తీసుకువచ్చి ఇటుకల తయారీ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. కుక్కల సంతాన నియంత్రణ కేంద్రం మరోటి త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, ఎంఈ గిరిరాజ్, డిఈఈలు పవన్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర్లు (పి.హెచ్.), ఏఈ సి.వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.




## మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు మృతి రాజకీయ రంగానికి తీరని లోటు:

**పోతిరెడ్డి నాగార్జున రెడ్డి**



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 24 (నంది పత్రిక ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు హఠాత్తుగా మరణించడం బాధాకరమని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి తెలిపారు. ఆయన ఒక అనుభవజ్ఞుడైన సీనియర్ రాజకీయ నాయకుడిగా రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.ఇందిరా గాంధీ, కాసు బ్రహ్మానంద రెడ్డి వంటి ప్రముఖులతో కలిసి రాజకీయాల్లో సాగిన ఆయన ప్రయాణం ఎంతో విశిష్టమని చెప్పారు. అలాగే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డితో కూడా మంచి సంబంధాలు కొనసాగించారని గుర్తుచేశారు. హైదరాబాద్లోని కాసు బ్రహ్మానంద రెడ్డి పార్క్లో వాకింగ్ సందర్భంగా భాస్కరరావుతో అనేకసార్లు మాట్లాడిన సందర్భాలు ఉన్నాయని, ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై తన అనుభవాలను పంచుకునేవారని తెలిపారు. ముఖ్యంగా ఎన్.టి. రామారావును ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించి తాను ఆ పదవిలోకి వచ్చిన ఘటనపై ఉన్న అపోహలు, ఆ కాలంలోని రాజకీయ వాస్తవాలను వివరించేవారని చెప్పారు. అలాగే నారా చంద్రబాబు నాయుడు గురించి కూడా అనేక విషయాలు వెల్లడించారని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ముఖ్యంగా నీటి ప్రాజెక్టులపై భాస్కరరావుకు విశేష పరిజ్ఞానం ఉండేదని, ఏ విషయమైనా ధైర్యంగా, సూటిగా మాట్లాడే స్వభావం ఆయనదని కొనియాడారు. ప్రతి రోజు ఉదయం వాకింగ్ చేసేంత ఆరోగ్యంగా ఉన్న ఆయన ఇలా అకస్మాత్తుగా మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. భాస్కరరావు వారసత్వాన్ని కొనసాగిస్తూ నాదెండ్ల మనోహర్ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## మేడే జయప్రదం కై కార్మికులందరూ సిద్ధం కండి.

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య.**




**బేతంచెర్ల ఏప్రిల్ 25 ( నందిపత్రిక ).** ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1వ తేదీ జరుగుతున్న అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే ను జయప్రదం చేయుటకై కార్మికులు అందరూ సిద్ధం కావాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎల్లయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఉపాధ్యక్షులు బి. రామాంజనేయులు అధ్యక్షతన బేతంచెర్ల మండల కార్మిక సంఘాలు (సిఐటియు)విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆనాడు అనగా 1886 వ సంవత్సరానికి పూర్వం కార్మికులు అందరూ కట్టు బానిసలుగా యజమానుల వద్ద 12 నుండి 20 గంటల దాకా పనిచేసేవారని,ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ అమెరికాలోని చికాగో నగరంలో, కార్మికుల అచంచలమైన పోరాటాలు చేసి 8 గంటల పని విధానాన్ని సాధించుకోవడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం మన దేశంలోని నిరంకుశ పరిపాలన చేస్తున్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, కార్మిక హక్కులను కాలరాసి, కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, కేవలం 4 లేబర్ కోడ్లను అమలు చేసి, యజమానుల కింద పెట్టుబడిదారీ వ్యవస్థ కింద, కార్మికులను కట్టు బానిసలుగా చేసే జీవోలను అమలు చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇంకొక అడుగు ముందుకు వేసి రాష్ట్రంలో 12 గంటల విధానాన్ని అమలు చేయడం చాలా దూర్మార్గం,దారుణమని వారు అన్నారు.కార్మిక హక్కులను కాలరాస్తున్న ఈ పెట్టుబడిదారీ పరిపాలన వ్యవస్థల నుండి కార్మిక స్వేచ్ఛను కాపాడుకోవడానికి, ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయుటకై,ప్రతి కార్మికుడు సంఘటితమై కదలి రావాలని పిలుపునిచ్చారు. బేతంచర్ల మండలంలో బేతంచెర్ల పట్టణం మరియు సిమెంటు నగర్,ఆర్ఎస్.రంగాపురం,కొలుములపల్లె తదితర గ్రామాలలో సిఐటియు జెండా ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధు శేఖర్, రామాంజనేయులు,ఎస్.కే భాష, మల్లికార్జున,రహంతుల్లా,నరసింహ, లక్ష్మీనారాయణ,నాగేంద్రమ్మ, సిఐటియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని పెట్రోల్ బంకులలో సరిపడా పెట్రోల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి.

**బేతంచెర్ల మండల తహసీల్దార్ నాగమణి.**



**బేతంచెర్ల ఏప్రిల్ 25 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలంలోని అన్ని పెట్రోల్ బంక్లలో సరిపడా పెట్రోల్ నిల్వలు అందుబాటులో ఉన్నట్లు బేతంచెర్ల మండల తహసిల్దార్ నాగమణి తెలియజేశారు. కాబట్టి ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా, ఎండలు తీవ్రంగా ఉన్నందువలన, అవసరం లేనప్పుడు రోడ్లపైకి రావద్దని అలాగే, పెట్రోల్ బంక్ యాజమాన్యంతో చర్చించగా, భద్రతా కారణాల దృష్ట్యా బాటిళ్లు, క్యాన్లలో పెట్రోల్ ఇవ్వ కూడదని నిర్ణయించబడింది. అందువల్ల ప్రజలు తమ వాహనాలకు మాత్రమే పెట్రోల్ తీసుకోవాలని, ప్రజలు సహకరించి,శాంతి భద్రతలను కాపాడాలని, వారు తెలియజేశారు.

## సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 24 . (నంది పత్రిక ):** నంద్యాల జిల్లాలోని పలు ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా ఒంటిపూట తరగతులు నిర్వహించకుండా, స్పెషల్ క్లాస్ ల పేరిట, పలు పాఠశాలలు ఫుల్ డే క్లాసులను నిర్వహించారు, మరియు వేసవి సెలవుల్లో ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా, పలు ప్రైవేట్ పాఠశాలలు తరగతులను నడుపుతున్నారని వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, నూతన విద్యా సంవత్సరానికి ముందే, ముందస్తు అడ్మిషన్లు, అనుమతి లేకుండా పుస్తకాలు విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని నంద్యాల డిఇఓ కి తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో నగర కార్యదర్శి మనీష్, నగర సహకార్యదర్శి సాయి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనరసింహ పలువురు పాల్గొన్నారు.

# జలధారజల హారతి ద్వారా గ్రామాల్లో నీటి వనరుల పునరుద్ధరణ





## వీబీ జీ రామ్ జీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....** జలధారజల హారతి పనులతో నీటి భద్రతను బలోపేతం చేస్తూ భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా నీటి వనరులను పునరుద్ధరించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణగిరి మండలం అమకతాడు గ్రామంలో జలధార - జల హారతి కార్యక్రమంలో భాగంగా చౌడమ్మ కుంట చెరువు, భద్రుడు చెక్ డ్యామ్ పనులకు కలెక్టర్ భూమి పూజ చేసి పూడిక తీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూడపరిసర ప్రాంతాల్లో ఉన్న ఎత్తు ప్రాంతం నుండి వర్షపు నీరు క్రింది ప్రాంతమైన అమకతాడు చౌడమ్మ చెరువు, భద్రుడు చెక్ డ్యామ్‌లకు చేరుకునేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ చెక్ డ్యామ్ సుమారు 20 మీటర్ల లోతు, 200 మీటర్ల పొడవుతో నిర్మించబడుతూ, దాదాపు 18 లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం కలిగి ఉంటుందని చెప్పారు. దీని ద్వారా సుమారు 15 హెక్టార్ల వ్యవసాయ భూమికి సాగునీరు అందించవచ్చని వివరించారు. ఇక గ్రామంలోని ఉప్పువంక, పదమరవంక, ఇతర వంకల ద్వారా హెచ్.ఎన్.ఎస్.ఎస్ కాలువను చెరువులు, కుంటలు, కాలువలతో అనుసంధానం చేసే పనులు, మరమ్మత్తులు, పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులు చేపడుతున్నామని తెలిపారు. హంద్రీ-నీవా కాలువ నీటిని సమర్థవంతంగా వినియోగించుకుని ఈ ప్రాంతంలో సాగునీరు మరియు భూగర్భ జలాలను పెంచే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ చర్యల వల్ల బోర్‌వెల్స్‌కు నీటి లభ్యత పెరిగి భూగర్భ జలాలు గణనీయంగా మెరుగుపడతాయని పేర్కొన్నారు. ప్రజలకు సాగునీరు, త్రాగునీరు సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జలధారజల హారతి కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలను కనీసం 3 మీటర్ల మేర పెంచడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నామని చెప్పారు. జిల్లాలోని 246 ఎం.ఐ ట్యాంక్‌లకు అనుసంధానంగా కాలువలు, పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ వంటి మొత్తం 3,445 పనులను గుర్తించామని, వీటిని వీబీ జీ రామ్ జీ పథకం ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం అక్కడ పనులు చేస్తున్న వేతనదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని శ్రామికులు ఉదయం 6 గంటలకే పనులకు హాజరై ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

అక్కడ ఉన్న రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..., ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయడం ద్వారా ఖర్చులు తగ్గించుకుని, దిగుబడులు పెంచుకోవచ్చని సూచించారు. ఒకే పంటపై ఆధారపడకుండా బహుళ పంటల సాగు పద్ధతిని అనుసరించడం ద్వారా రైతులు ఆర్థికపరంగా మరింత స్థిరత్వం సాధించగలరని తెలిపారు. ముఖ్యంగా మిల్లెట్స్‌కు చెందిన పంటలను ఎక్కువగా సాగు చేయడం ద్వారా పోషక విలువలతో పాటు మార్కెట్‌లో మంచి డిమాండ్ కూడా లభిస్తుందని వివరించారు.

అదేవిధంగా, పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవడం రైతులకు అదనపు ఆదాయ వనరుగా మారుతుందని, ఆవులు, మేకలు, గొర్రెల వంటి పశువులను పెంచుకోవడం ద్వారా నిరంతర ఆదాయం పొందడమే కాకుండా సేంద్రియ వ్యవసాయానికి అవసరమైన ఎరువులు కూడా అందుబాటులో ఉంటాయని చెప్పారు. వ్యవసాయం మరియు పశుపోషణను సమన్వయం చేసుకుంటే రైతుల జీవనోపాధి మరింత బలపడుతుందని పేర్కొన్నారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, ఆ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ప్రభుత్వం ఇచ్చే సూచనలు పాటించి సహకరించాలని కలెక్టర్ కోరారు. రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే వ్యవసాయ రంగం మరింత పురోగతి సాధిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి నరసింహారెడ్డి, ఇరిగేషన్ ఎస్.ఈ బాలచంద్రారెడ్డి, పత్తికొండ ఆర్డీఓ మధుసూదన్ రెడ్డి, పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆలంకొండ నబీ, మాజీ శ్రీశైలం దేవస్థానం డైరెక్టర్ మద్రి శ్రీనివాసులు, సాగర కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.వి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పెనుగాలి బీభత్సం సృష్టించినా ఆగని దానధర్మా చారిటబుల్ ట్రస్ట్.



**సిరివెళ్ల (నంది పత్రిక).** సిరివెళ్లలో పెనుగాలి బీభత్సం సృ ష్టించిన అకాల వర్షం అధికంగా కురిసిన దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుద్ధ జల చలివేంద్రం ఆగదని నిత్యం కొనసాగుతుందని నంద్యాల జిల్లా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అన్నెం నాగమల్లేశ్వర రెడ్డి పేర్కొన్నారు. సిరివెళ్ల మండల కేంద్రంలోని సిరివెళ్ల మెట్టవద్ద గల 40 వ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు పక్కన గల దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ చలివేంద్రం పెనుగాలి బీభత్సానికి వర్షానికి గాలి వాన దెబ్బకు చలువ పందిర్లు చలువ కుండలు ధ్వంసం కావడం జరిగింది. వెంటనే స్పందించిన జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని నూతనంగా చలువ పందిరిని వేయించి నూతన చలువ కుండలు తెప్పించి పునరుద్ధరించడం జరిగింది. ఈ సందర్భంగా నాగ మల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు 500 మందికి పైగా ప్రజల దాహం తీరుస్తున్నటువంటి దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ చలివేంద్రం ప్రజల కోసం వడదెబ్బ నివారణ కోసం అధిక ఉష్ణోగ్రతల నుండి ఉపశమనం పొందేందుకు శుద్ధ జల చలువ నీటి చలివేంద్రం కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. చలివేంద్రాన్ని పునరుద్ధరించిన సందర్భంగా వీరారెడ్డి పల్లె, వెంకటాపురం, సిరివెళ్ల ,గోవింద పల్లె, ఖాదరబాధర, వెంకటేశ్వరపురం, కోటపాడు, యాలూరు,కామినేని పల్లె ప్రజల తదితర గ్రామాల ప్రజలు వ్యక్తం చేశారు.

# రాయితీలను పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్నుల చెల్లింపులపై కల్పిస్తున్న రాయితీలను పన్నుదారులు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. నగరపాలక కార్యాలయంలో పన్ను వసూళ్ల కేంద్రాన్ని పరిశీలించారు. అదేవిధంగా దూపాడు, లక్ష్మీపురంకు చెందిన విశ్వనాథ్ ఎడ్యుకేషన్ సొసైటీ, అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ నుంచి రూ. 12,90,163 ముందస్తు ఆస్తి పన్ను చెక్‌ను స్వీకరించగా, వారికి రూ. 67,573 రాయితీ లభించింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆస్తి పన్ను బకాయిలను ఏకమొత్తంలో చెల్లించిన వారికి 50 శాతం వడ్డీ రాయితీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నును ముందస్తుగా ఏకమొత్తంలో చెల్లించిన వారికి 5 శాతం రాయితీ ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. ఏప్రిల్ 30 లోపు ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని పన్నులు సమయానికిచెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్. చిన్న రాముడు పాల్గొన్నారు.

# బడి పిలుస్తోంది“ కార్యక్రమంలో భాగంగా 6-14 సంవత్సరాల పిల్లలందరినీ బడిలో చేర్పించాలి





## ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ బడుల గురించి అవగాహన కల్పించిన కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....**“బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా 6-14 సంవత్సరాల పిల్లలందరినీ బడిలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం “బడి పిలుస్తోంది“ కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి మండల కేంద్రం హరిజనవాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను చేర్పించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.. అనంతరం ఇంటింటికి వెళ్లి విద్యార్థులను, తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య, వసతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ “బడి పిలుస్తోంది“ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుండి 14 సంవత్సరాల పిల్లలను వంద శాతం బడిలో చేర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఎన్రోల్మెంట్ డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇంటింటికి వెళ్లి, తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలలో ఉన్న సౌకర్యాలను, వివరించి వారి పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కలెక్టర్ ముందుగా 5 వ తరగతి చదవడం పూర్తై 6 వ తరగతి కి వెళ్తున్న విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి రోజూ డిక్షనరీ నుండి కొత్త 5 రకాల ఇంగ్లీష్ పదాలను నేర్చుకోవాలన్నారు. న్యూస్ పేపర్ చదువుకోవాలని, స్టోరీ బుక్స్ చదువుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు బయట తిరగకూడదన్నారు. ఎక్కువ నీరు తాగాలన్నారు.. టీచర్లు విద్యార్థులపై చూపే శ్రద్ధను కలెక్టర్ ప్రశంసిస్తూ, “ఉపాధ్యాయులు ఎంత బాగా కేర్ తీసుకుంటే అంత మంది పిల్లలు పాఠశాలలో చేరుతారని“ కలెక్టర్ పేర్కొన్నారు. 5 వ తరగతి పూర్తి చేసిన 41 మంది విద్యార్థులు 100 శాతం సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో 6 వ తరగతి చేరడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడీ నుండి 1 వ తరగతికి నూతన అడ్మిషన్ తీసుకున్న పిల్లలతో కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లా, మండలం, గ్రామం పేర్లు అడగగా వారు చాలా చక్కగా సమాధానం ఇవ్వడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి సెంటర్ లో ఏ ఏ భోజనాలు పెట్టేవారు అని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న 42 మంది పిల్లలో, 36 మంది పిల్లలు ఫస్ట్ క్లాస్‌లో అడ్మిషన్ తీసుకున్నారని, మిగిలిన వారు కూడా ఎన్రోల్మెంట్ అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో ఉన్న పిల్లలు హరిజనవాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతిలో చేరిన పిల్లలకు కలెక్టర్ తల్లిదండ్రులకు అడ్మిషన్ పత్రాలను అందచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు చెప్తున్న పాఠాలకు, కల్పిస్తున్న మౌలిక సదుపాయాలకు సంతృప్తి వ్యక్తం చేసిన తల్లులు బడి పిలుస్తోంది“ కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి మండల కేంద్రం హరిజనవాడలో వరలక్ష్మి, జస్టిన్, మహేశ్వరి ఇళ్లకు కలెక్టర్ వెళ్ళి ప్రభుత్వ బడుల్లో ఉన్న నాణ్యమైన విద్య, వసతులపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన, రుచి, శుచికరమైన మధ్యాహ్న భోజనం, యూనిఫార్మ్, పుస్తకాలు తదితర వసతులన్నీ కల్పించడం జరుగుతుందని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు. తల్లులు స్పందిస్తూ తమ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నారని, వచ్చే తరగతికి కూడా ప్రభుత్వ పాఠశాలలోనే అడ్మిషన్ తీసుకున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు చాలా బాగా ఉన్నాయని, ఉపాధ్యాయులు చాలా బాగా పాఠాలు చెబుతున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు..కార్యక్రమంలో డిఈఓ సుధాకర్, సర్వ శిక్ష అభియాన్ పిఓ లోకరాజ్, ఎమ్ ఈ ఓ పద్మావతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బేతంచెర్ల నగర పంచాయితీ కార్యాలయంలో వేలం పాటలు.



**బేతంచెర్ల ఏప్రిల్ 24 ( నందిపత్రిక ).** 2026 -2027వ సంవత్సరంనకు సంభందించి,నంద్యాల జిల్లా బేతంచెర్ల పట్టణ పరిధిలో దినసరి మరియు వారపు సంత మార్కెట్, బండ్ల మెట్ట, కబేళ రు సుము వసూలు చేసుకొనుటకు 25/4/2026 శనివారం ఉదయం 10 గంటల 30 నిమిషములకు బేతంచెర్ల నగర పంచాయితీ కార్యాలయం నందు,బేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో వేలాలు నిర్వహించ బడును. ఆసక్తి గలవారు మున్సిపాలిటీ నిభందనముల ప్రకారం తగు రుసుము చెల్లించి, వేలము పాటలో పాల్గొన వలసి ఉంటుందని కమీషనర్ ప్రకటన ద్వారా తెలిపారు.

# ఈ నెల 30 వ తేదీన పర్ల వద్ద హెచ్ పీసీఎల్ పైప్ లైన్ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణ

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




**కర్నూలు, నంది పత్రిక బ్యూరో.....**ఈ నెల 30 వ తేదీన పర్ల వద్ద హెచ్ పీసీఎల్ పైప్ లైన్ మాక్ ఎక్సర్సైజ్ ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. శుక్రవారం నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ కమాండెంట్ ఆదిత్య కుమార్, రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ ఈ నెల 30 వ తేదీన రాష్ట్రమంతటా నిర్వహించనున్న మాక్ ఎక్సర్సైజ్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఏర్పాట్లపై సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ, ఈ నెల 30 వ తేదీన పర్ల వద్ద హెచ్ పీసీఎల్ పైప్ లైన్ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు ఆర్డీవో ఇన్సిడెంట్ కమాండర్ గా వ్యవహరిస్తారన్నారు. ప్రమాదం జరిగినటపుడు ఏమేమి చర్యలు తీసుకుంటామో, ఆ విధంగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వైద్య సహాయం అందించడం వంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పర్లకు దగ్గరలో ఉన్న విశ్వభారతి హాస్పిటల్ లో వైద్య సహాయక చర్యలు, అలాగే జనరల్ హాస్పిటల్ లో బెడ్ల ఏర్పాటు, వైద్య సిబ్బంది, 108, అంబులెన్స్ ల ఏర్పాటు తదితర చర్యలన్నీ తీసుకోవాలని హాస్పిటల్స్ సూపరింటెండెంట్, డి ఎం హెచ్ వో లను ఆదేశించారు. అలాగే , ఫైర్, పోలీస్, ఆర్టీసీ తదితర శాఖలకు కేటాయించిన విధులను నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్లో ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, డిఎంహెచ్ఓ డా. కామేశ్వర ప్రసాద్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డీసీ హెచ్ ఎస్ డా. జఫ్రుల్లా, , ఫైర్, పోలీస్ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన అర్జీదారులకు కలెక్టర్ ఫోన్ ద్వారా పరిష్కారం



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...**

ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి అర్జీదారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి, ఐఏఎస్ స్వయంగా మాట్లాడి విచారించడం జరిగింది .ఇందులో భాగంగా రెవెన్యూ శాఖకు సంబంధించి హోలగుంద మండలం ఎం. నాగమణి, దేవనకొండ మండలం కె. సరోజ, కోడుమూరు మండలం మైమున్ బీ తో వారు పెట్టుకున్న అర్జీలను విచారించి, పూర్తి విచారణ చేయవలసిందిగా సంబంధిత తహసిల్దార్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రతి వారం స్వయంగా అర్జిదారులతో మాట్లాడి అర్జీలను పరిష్కరించడం ద్వారా అర్జీదారులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం విస్తరించాలి





## ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తున్న పీఎండీఎస్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో.....**ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం విస్తరించాలని, ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడంలో పీఎండీఎస్ ప్రధాన పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరు మండలం తడకనపల్లి గ్రామంలో ధర్తీ మాతా బచావ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు పీడీఎంఎస్ విత్తనాల కిట్లను అందజేసి, ప్రకృతి వ్యవసాయం సాగు చేసిన రైతులు పంటలను పరిశీలించారు. అనంతరం కె. రాముడు పొలంలో పిడిఎమ్ఎస్ విత్తనాలను చల్లి పీడీఎంఎస్ విత్తనాల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎండీఎస్ అంటే వర్షాధారిత ప్రాంతాలలో, భూమిలో తేమ లేనప్పుడు విత్తనాలు వేసే విధానం అని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా వేసవిలో భూమి ఖాళీగా ఉన్నప్పుడు, వర్షాలు పడటానికి ముందే (మే-జూన్ సమయంలో) 30 రకాల నవధాన్యాలు, ఇతర విత్తనాలను కలిపి పొలంలో చల్లుతారని, ఈ విత్తనాలు వర్షం పడగానే మొలకెత్తి, భూమికి అవసరమైన పోషకాలను అందిస్తాయని తెలిపారు. రైతులు ప్రకృతి సాగు విధానాన్ని అనుసరించాలని, ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన ఒక మహిళ రైతు 70 సెంట్ల భూమిలో సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసి సంవత్సరానికి రూ.2.50 లక్షల ఆదాయం పొందిన విషయాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు. రసాయన ఎరువులతో సాగు చేసిన వంకాయ పంట మరియు సేంద్రియ ఎరువులతో సాగు చేసిన పంట మధ్య తేడాను ప్రత్యక్షంగా గమనించామని, సేంద్రియ పద్ధతులు రైతులకు దీర్ఘకాలిక లాభాలను అందిస్తాయని వివరించారు. ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, మొదటిసారి ప్రారంభించే రైతులు కనీసం తమ భూమిలో 50 శాతం ప్రాంతంలో సేంద్రియ పద్ధతులను అమలు చేసి ఫలితాలు పరిశీలించాలని సూచించారు. భూమి ఆరోగ్యం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని, రసాయన వ్యవసాయం వల్ల భూమి సారం తగ్గడంతో పాటు అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని హెచ్చరించారు. ఒకే పంటపై ఆధారపడకుండా, రైతులు బహుళ పంటలు సాగు చేయాలని, పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు వంటి పశువులను పెంచడం ద్వారా అదనపు ఆదాయం పొందడమే కాకుండా, ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన సేంద్రియ ఎరువులు కూడా సిద్ధం చేసుకోవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయ సంఘాల్లో సభ్యత్వం పొందితే, ఆధునిక వ్యవసాయ యంత్రాలు తక్కువ ధరలో అందుబాటులోకి వస్తాయని, అందువల్ల తప్పనిసరిగా సంస్థల్లో నమోదు కావాలని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి నీటి పొదుపు పద్ధతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, ఇతరులకు 60-70 శాతం వరకు సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. అలాగే జలధారజలహారతి వంటి కార్యక్రమాల ద్వారా భూగర్భ జలాల పెంపుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తున్నప్పటికీ, ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, తహశీల్దార్ ఆంజనేయులు, గ్రామ పెద్దలు జుబేదా, రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్ పథకం కింద వచ్చే వారానికి 1000 కి పైగా సోలార్ రూఫ్ టాప్ లను ఇన్స్టాల్ చేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**పీఎం సూర్యఘర్ పథకం కింద వచ్చే వారానికి 1000 కి పైగా సోలార్ రూఫ్ టాప్ లను ఇన్స్టాల్ చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు.శుక్రవారం స్థానిక బీడీ వర్కర్ కాలనీ లోని గౌరమ్మ ఇంటి మీద ఏపీఎస్పీడీసీఎల్ వారి ఆధ్వర్యంలో పీఎం సూర్యఘర్ పథకం కింద యుఎల్ఏ మోడల్ లో ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్ టాప్ ను కలెక్టర్ పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులు గౌరమ్మ తో మాట్లాడుతూ సోలార్ రూఫ్ టాప్ ఇన్స్టాలేషన్ ఎప్పుడూ చేసుకున్నారని అడిగి తెలుసుకున్నారు. సోలార్ రూఫ్ టాప్ ఇన్స్టాల్ చేసుకోవడం ద్వారా వినియోగదారులు కేవలం ఉచిత విద్యుత్తును వాడుకోవడమే కాకుండా, విద్యుత్ ఉత్పత్తిదారులుగా కూడా మారుతారని కలెక్టర్ పేర్కొన్నారు.. అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు ఇది పూర్తిగా ఉచితమని, ఇతరులకు మొదటి కిలో వాట్ కి 30 వేల రూపాయలు, రెండో కిలో వాట్ కి 30 వేల రూపాయలు, 3 కిలో వాట్ కి 78 వేల రూపాయల వరకు సబ్సిడీ వస్తుందన్నారు.. ప్రజలు ఈ పథకమును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో పీఎం సూర్యఘర్ పథకం కింద 23,077 సోలార్ రూఫ్ టాప్ లు శాంక్షన్ అయ్యాయని, ఇందులో ఇప్పటివరకు 3, 038 సోలార్ రూఫ్ టాప్ లను ఇన్స్టాల్ చేసి రాష్ట్రంలో కర్నూలు జిల్లా 2వ స్థానంలో ఉన్నామన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద వచ్చే వారానికి 1000 కి పైగా సోలార్ రూఫ్ టాప్ లను ఇన్స్టాల్ చేయాలన్నారు. రోటోమాగ్, బృహస్పతి కంపెనీ వారు ఇన్స్టలేషన్ ప్రక్రియ లో నెమ్మదిగా ఉన్నారని, వేగవంతంగా సోలార్ రూఫ్ టాప్ ఇన్స్టలేషన్ ప్రక్రియ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్, కర్నూలు టౌన్ ఈఈ శేషాద్రి, ఏపీఎస్పీడీసీఎల్ డిఈ విజయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాది రాష్ట్రాలలో ఎస్సీ రిజర్వేషన్లు 15% నుంచి 30% నికి పెంచాలి

## ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ

**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....**శుక్రవారం కర్నూలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్న 1950లో భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనాటి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికీ మా జనాభా 10 అంతలు పెరిగిన ఎస్సీల రిజర్వేషన్లు ఒక్క శాతం కూడా పెరగలేదు. విద్య ఉద్యోగ అవకాశాలు జనాభా ప్రతిపాదకన దక్కడం లేదు, అందువల్ల చాలా రాష్ట్రాలలో వెనుకబడి ఉన్నాము. నూతన కులగణంకాల సేకరణ ద్వారా 2029 ఎన్నికలకు ముందు జనాభా సేకరణ చేసి మేమెంతనో మాకు అంత రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ ఏపీఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత మాన్యశ్రీ దండు వీరయ్య మాదిగ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో రెండవ రాజధానిని దక్షిణాది రాష్ట్రాలలో ఏర్పాటు చేయాలని ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు అన్ని ప్రజా సంఘాలు ఈ డిమాండ్ ను సాధించుకోవాలి, 76 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వ పరిపాలన వ్యవస్థ ఢిల్లీలోనే కేంద్రీకృతమై ఉంది. ప్రజా సమస్యలు కేంద్రప్రభుత్వం దగ్గరకు తీసుకెళ్లేందుకు దాదాపు 2500 కిలోమీటర్ల ప్రయాణం చేయవలసి వస్తుంది. అంతేకాకుండా కాలుష్య వాతావరణం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న తప్పని పరిస్థితులలో పోక తప్పడం లేదు. అదేవిధంగా ప్రధానమంత్రి గారి విడిది భవనాన్ని దక్షిణాది రాష్ట్రలలో ఏర్పాటు చేయాలి. 2029 ఎన్నికలకు డిలిమిటేషన్ రాజకీయ పునర్విభజన ద్వారా కొత్త పార్లమెంటు స్థానాలు పెంచాలని కేంద్రం యోచిస్తున్నది. ఇందులో భాగంగా దక్షిణాది రాష్ట్రాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి దండు వీరయ్య మాదిగ డిమాండ్. ఈసారి శీతాకాల పార్లమెంటు సమావేశాలు దక్షిణాది రాష్ట్రాలలో నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని పై డిమాండ్ల సాధన కోసం జూన్ 15న మద్రాసులో దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధుల సమావేశం జరగనున్నది ఈ సమావేశం అనంతరం ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తాం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ప్రతిపక్ష నేతలను మద్దతు ఇవ్వాలని కోరుకున్నట్లు అలాగే దళిత క్రైస్తవులు లోని మాల మాదిగలు రిజర్వేషన్లు కాపాడుకునేందుకు ఐక్యంగా



ఉద్యమించాలి మతాల పేరు మీద ఈ దేశంలో రిజర్వేషన్లు రాలేదు కులాల ప్రతిపాదికన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించారు రాజ్యాంగం ఉన్నంతకాలం మన ఓటు ఉన్నన్ని రోజులు రిజర్వేషన్లు పోయే ప్రసక్తి లేదని రిజర్వేషన్లపై సర్వ అధికారాలు ఒక పార్లమెంటులో మాత్రమే ఉంటాయని పార్లమెంటులో రిజర్వేషన్లు తొలగిస్తున్నట్లు ప్రకటిస్తే దేశంలో మూడవ ప్రపంచ యుద్ధం జరుగుతుంది అని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ కర్నూలు విలేకరుల సమావేశంలో వెల్లడించినారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు బైరాపురం రాజు, దేవనకొండ ఆంజనేయ, దాసురావు, దాదేపోగు అంజి, సూరిబాబు మహిళ నాయకురాల్లో సుజాతమ్మ,లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో పిల్లలను కాల్వలు, కుంటలు, చెరువులు, నదుల వద్దకు వెళ్లనీయవద్దు.

### వేసవి కాలంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి.

### కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్



**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** వేసవికాలపు సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో చిన్నపిల్లలు ఈత కోసం కాల్వలు, కుంటలు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేకంగా గ్రామాలు, పల్లెల్లో మరియు పట్టణ శివారు ప్రాంతాల్లో ఉన్న కాల్వలు, కల్వర్టులు, చెరువులు మరియు నదులలో అకస్మాత్తుగా జారిపడే ప్రమాదం ఉండటం వల్ల చిన్నపిల్లలు ప్రాణాపాయ పరిస్థితుల్లో పడుతున్న ఘటనలు ప్రతి సంవత్సరం చోటు చేసుకుంటున్నాయన్నారు.కర్నూలు ఎస్పీ పిల్లల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు.చిన్నపిల్లలను ఒంటరిగా బయటకు వెళ్లనీయవద్దు.కాల్వలు, కుంటలు, చెరువులు, నదుల దగ్గరకు వెళ్లకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలి.ఈత రాని పిల్లలు నీటి కుంటల దగ్గరికి వెళ్లకుండా ఖచ్చితంగా నియంత్రించాలి.లోతైన ప్రాంతాలను గుర్తించి పిల్లలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే స్థానిక పోలీసులకు గాని, డయల్ 112 కు గాని లేదా డయల్ 100 కు గాని సమాచారం ఇవ్వాలి.వేసవికాలంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మరోసారి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ ఆవిర్భావ దినోత్సం



**కొత్తపల్లి - నంది పత్రిక:** మండలంలోని ఆయా గ్రామాల సచివాలయాల్లో ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం అధికారులు, సచివాలయసిబ్బంది. ప్రజలు జరుపుకొన్నారు. మండలంలోని ముసలిమడుగు నందు సచివాలయాల డీప్యూటీ ఎంపీడీఓ కే.పీ.ఆర్.శర్మ. శివపురం గ్రామం నందు తహసీల్దార్ ఉమారాణిలు జాతీయ పంచాయతీ రాజ్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1992 ఏప్రిల్ 24 వతేదిన 73వ రాజ్యాంగా సవరణ చట్టం ద్వారా అమలులోకి వచ్చి ఈ వ్యవస్థకు రాజ్యాంగ బద్ధత కల్పించబడిందన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, గ్రామీణ స్వపరిపాలనను ప్రోత్సహించడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

## కొలతల ప్రకారం పనులు చేయండి

**కొత్తపల్లి - నంది పత్రిక:** వేతనదారులు ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేయాలని ఎంపీడీఓ మేరి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని శివపురం గ్రామ పొలిమేరలో జలధార-జలహారతీ పథకం క్రింద మంజూరైన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రామికులు ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు సూచించన కొలతల మేరకు పనులు చేయాలని సూచించారు. లేదంటే కూలీ తక్కువగా పడుతుందన్నారు. కొలతల ప్రకారం చేయడం వల్ల రోజువారి వేతనం రూ.307లు వర్తిస్తాయన్నారు. అదేవిధంగా ఎవ్వరుకూడా అవకతవకలకు పాల్పడడం చేయకూడదని హెచ్చరించారు.. మస్టర్ నిర్వహణ తప్పులు లేకుండా మేటీలు జాగ్రత్త వహించాలన్నారు.



## జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం

### -చదరంగం ఏకాగ్రతను పెంచుతుంది: డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 24 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్జీవోస్ కాలనీ లో ఉన్న సత్య సాయి ఇంగ్లీష్ మీడియం లో 13 సంవత్సరాలలోపు బాల బాలికలకు వేరువేరుగా జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవం కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ రిబ్బన్ కత్తిరించి టోర్నమెంట్ ను లాంచనంగా ప్రారంభించారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు అధికమవుతాయని అన్నారు. మొబైల్ ఫోన్ పిల్లలలో దుష్ప్రభావం చూపుతున్నదని,దాని నుంచి పిల్లల దృష్టి క్రీడలపై ఉండేలా చేస్తే పిల్లలలో మేధో వికాసం జరుగుతుందన్నారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, కళలలో పాల్గొనడం వలన వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని,క్రమశిక్షణ కూడా అలవడుతుందని అన్నారు. గెలుపు ఓటములను స్వీకరించే మనస్తత్వం అలబడుతుందని , తద్వారా చిన్న విషయాలకు కృంగి పోకుండా ఉండడానికి క్రీడలు తోడ్పడతాయని అన్నారు. క్రీడలలో క్రమం తప్పని నిరంతర సాధన విజయానికి సోపానం అన్నారు.నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈరోజు జరిగే పోటీలలో విజేతలుగా నిలిచిన వారు మార్కాపురం జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ తేదీలను ప్రకటించిందని, తదనుగుణంగా జిల్లా జట్టు ఎంపిక కోసం జిల్లా స్థాయి టోర్నమెంట్లు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్య సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ రామిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ మణికంఠ రెడ్డి,నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, టోర్నమెంట్ ఆర్బిటర్ సుజాత,150 మంది క్రీడాకారులు,వారి తల్లిదండ్రులు, చెస్ కోచ్ లు పాల్గొన్నారు.




## మహిళలు, చిన్నారుల భద్రత పై అవగాహన.

### "మీ రక్షణ మా బాధ్యత: కొనసాగుతున్న అవగాహన కార్యక్రమాలు.

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు మహిళల పై నేరాల నివారణ కు అవగాహన కల్పించేందుకు " మీ రక్షణ - మా భాద్యత పేరుతో శుక్రవారం ఉదయం కర్నూలు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మి నరసింహ కళ్యాణ మండపం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ కర్నూలు డిఎస్పీ మరియు మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్రబాబు , కర్నూలు వన్‌టౌన్ సీఐ మారుతి శంకర్ హాజరై మహిళల, చిన్నారుల భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఎస్పీ ఉపేంద్రబాబు మాట్లాడుతూ...ఫోక్సో చట్టం, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు తదితర అంశాలపై వివరంగా తెలియజేశారు.

**పిల్లల పట్ల తల్లి పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు.** మంచితనం, నమ్మకం, లేదా బంధుత్వాల ముసుగులో మహిళలపై నేరాలు జరిగే అవకాశాలుంటాయన్నారు.ముఖ్యంగా మహిళలు మరియు చిన్నారుల భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు, నేరాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు.కర్నూలు ఒకటవ పట్టణ సిఐ మారుతి శంకర్ మాట్లాడుతూ... నేరాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఫిర్యాదు చేసే విధానం గురించి వివరించారు. ఏవైనా సమస్యలుంటే శక్తియాప్ వినియోగించాలన్నారు. డయల్ 112, 1098 చైల్డ్ లైన్, 1091 మహిళా హెల్ప్ లైన్ నంబర్లకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.



# 30న ఆఫ్-సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ ను విజయవంతం చేయాలి.

### జిల్లా ఇన్చార్జి డిఆర్వో వెంకటపతి

**కడప,బ్యూరో చీఫ్ ఏప్రిల్ 24 నంది పత్రిక** ఈ నెల 30వ తేదీన కొప్పర్తి ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిసరాల్లోని అదీప్ ల్యాబొరేటరీ యూనిట్ లో నిర్వహిస్తున్న ఆఫ్-సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ చేపట్టి.. విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి డిఆర్వో వెంకటపతి పేర్కొన్నారు.శు క్రవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లా విపత్తుల నిర్వహపై సంబందిత జిల్లా అధికారులతో.. జిల్లా నించార్జి రెవెన్యూ అధికారి సమీక్షా సమావేశం నిర్వహింహించార్ఈ సందర్భంగా ఇన్చార్జి డిఆర్వో మాట్లాడుతూ... వై.ఎస్.ఆర్ కడప జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల నిర్వహణ సామర్థ్యాన్ని పరీక్షించేందుకు మరియు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఈ నెల 30వ తేదీన ఆఫ్-సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ నిర్వహించబనున్నట్లు తెలిపారు.ఈ మాక్ డ్రిల్ ప్రక్రియ.. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (చీఐహీూ) మార్గదర్శకాల ప్రకారం నిర్వహించబడుతుందన్నారు. జిల్లాలోని కొప్పర్తి పరిశ్రమల ప్రాంతంలో ఉన్న అడీప్ ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు సమీపంలోని పరిశ్రమల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ మాక్ డ్రిల్ ప్రక్రియలో భాగంగా.. అగ్ని ప్రమాదం, ప్రమాదకర రసాయనాల లీకేజీ వంటి అత్యవసర పరిస్థితులను మోడల్ రూపంలో ప్రదర్శించి, సంబంధిత విభాగాల సమన్వయాన్ని పరీక్షించనున్నారన్నారు.




అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పరిశ్రమల ప్రతినిధులు కలిసి స్పందన చర్యలను అమలు చేస్తున్నారన్నారు. మాక్ డ్రిల్ సమయంలో కొప్పర్తి పరిసర ప్రాంతాల్లో భద్రతా కారణాల రీత్యా కొన్ని పరిమితులు అమలులో ఉంటాయన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, అధికారుల సూచనలను పాటిస్తూ ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ మాక్ డ్రిల్ పూర్తిగా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగమే అని ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతను దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న ఈ విన్యాసానికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో మురళి, ఇండస్ట్రీస్ ఇన్స్పెక్టర్ చీఫ్ చిన్నారావ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇండస్ట్రీస్, విద్యుత్, ఫైర్, ఆర్టీవో, వ్యవసాయ అనుబంధ శాఖలు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ఐఎంఏ, హైదరాబాద్ స్టార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య సదస్సు




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 24 . (నంది పత్రిక ):**భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, హైదరాబాద్ స్టార్ హాస్పిటల్, స్టార్ లివర్ సెంటర్ సహకారంతో స్థానిక ప్రైవేట్ హోటల్ సమావేశ భవనంలో వైద్య సదస్సు నిర్వహించారు.నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో జాతీయ ఐ.ఎం.ఎ. కేంద్ర కమిటీ సభ్యులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ సదస్సు ప్రారంభించారు.లివర్ వైద్యనిపుణులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి ఎలుకల మందు తాగిన వారిలో లివర్ పై ప్రభావం అంశంపై, లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డాక్టర్ రఘురాం రెడ్డి లివర్ ఫెయిల్యూర్ లో లివర్ ట్రాన్స్ ప్లాంట్ ఆవశ్యకత గురించి, ఇంటర్వెషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సురేష్ హార్ట్ ఫెయిల్యూర్ లో నూతన చికిత్స విధానాలు అంశంపై మల్టీమీడియా సహకారంతో ప్రసంగించారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యులు తమ వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం మెరుగుపరుచుకుంటూ, కొత్తగా ఆవిష్కరించిన ఆధునిక వైద్య విధానాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. అందుకోసమే ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులకు నిరంతర వైద్య విద్యా సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా వక్తలను ఐఎంఏ నంద్యాల తరపున జ్ఞాపికలు అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసరావు,డాక్టర్ మహమ్మద్ రఫీ లతోపాటు ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,నంద్యాల ఐ.ఎం.ఎ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్,స్టార్ ఆసుపత్రి ప్రతినిధి ఫక్రుద్దీన్,అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రారంభించిన నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**

**జిల్లా జట్టుకు ఎంపికైన వారు మార్కాపురం లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు: జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి**

**చదరంగం ఏకాగ్రతను పెంచుతుంది: డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 24 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్జీవోస్ కాలనీ లో ఉన్న సత్య సాయి ఇంగ్లీష్ మీడియం లో 13 సంవత్సరాలలోపు బాల బాలికలకు వేరువేరుగా జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవం కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ రిబ్బన్ కత్తిరించి టోర్నమెంట్ ను లాంచనంగా ప్రారంభించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు అధికమవుతాయని అన్నారు. మొబైల్ ఫోన్ పిల్లలలో దుష్ప్రభావం చూపుతున్నదని,దాని నుంచి పిల్లల దృష్టి క్రీడలపై ఉండేలా చేస్తే పిల్లలలో మేధో వికాసం జరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, కళలలో పాల్గొనడం వలన వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని,క్రమశిక్షణ కూడా



అలవడుతుందని అన్నారు. గెలుపు ఓటములను స్వీకరించే మనస్తత్వం అలబడుతుందని , తద్వారా చిన్న విషయాలకు కృంగి పోకుండా ఉండడానికి క్రీడలు తోడ్పడతాయని అన్నారు. క్రీడలలో క్రమం తప్పని నిరంతర సాధన విజయానికి సోపానం అన్నారు.నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈరోజు జరిగే పోటీలలో విజేతలుగా నిలిచిన వారు మార్కాపురం జరగనున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ తేదీలను ప్రకటించిందని, తదనుగుణంగా జిల్లా జట్టు ఎంపిక కోసం జిల్లా స్థాయి టోర్నమెంట్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ రామిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ మణికంఠ రెడ్డి,నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, టోర్నమెంట్ ఆర్బిటర్ సుజాత,150 మంది క్రీడాకారులు,వారి తల్లిదండ్రులు, చెస్ కోచ్ లు పాల్గొన్నారు.

# నగరంలో ఆరోగ్యాధికారి విస్తృత తనిఖీలు.



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 24నంది పత్రిక** నగరంలోని వివిధ హోటల్స్, ఫుడ్ సెంటర్లపై నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ యువ అన్వేష్ నేతృత్వంలో శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఆహార పదార్థాల పంపిణీలో తగిన నాణ్యత లేదనే పిర్యాదులపై శుక్రవారం పలు హోటల్స్ పై హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఫుడ్ అండ్ సేఫ్టీ కంట్రోల్ బోర్డ్ అధికారి మద్దిలేటి సిబ్బందితో కలసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ నగరంలోని హోటల్స్ లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు విక్రయించినట్లు పిర్యాదులు అందడంతో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. తాము నిర్వహించిన తనీకీల్లో నమ్మలేని నిజాలు వెలుగు చూశాయని తెలిపారు. ముగ్గిన మటన్, కుళ్ళిపోయిన చికెన్, పాసిపోయిన గుడ్లు వంటివి కనిపించాయని తెలిపారు. ఇలా వచ్చిన వాటిని పరీక్షలకు పంపామని తెలిపారు. ఫలితాలు వచ్చే వరకు హోటల్స్ మూసివేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఇలాంటి ఆహార పదార్థాలు స్వీకరించడం వలన రోగాల పాలు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ తనికీల్లో ఫుడ్ అండ్ సేఫ్టీ కంట్రోల్ బోర్డ్ మెంబెర్స్, నగరపాలక సంస్థ సిబ్బంది ఉన్నారు.

# భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 24 నందిపత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో శు క్రవారం శ్రీ భగవాన్ సత్యసాయి బాబా వారి ఆరాధన మహోత్సవాల సందర్భంగా ఉచిత మజ్జిగ చలివేంద్రంను ఆర్టీసీ డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఆళ్లగడ్డ కన్వీనర్ కృష్ణ, ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ నరేంద్ర దేవ్ ల ఆధ్వర్యంలో బస్టాండ్ లోని ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ వితరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, డాక్టర్ నరేంద్ర దేవ్ మీడియాతో మాట్లాడుతూ.. మానవసేవే మాధవసేవ అన్న బాబా బోధనలు స్ఫూర్తిగా తీసుకొని ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రయాణికుల కోసం ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇందుకుగాను సహకారం అందించిన డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం కు భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు కైప ఆనంద్ శర్మ, శ్రీనాథ్ శర్మ, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు, డాక్టర్ సుబ్బారావు, గవ్య సిద్ధ మైత్రేయి, రాఘవేంద్ర, ఖలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మండ్ల సుబ్బారెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహణ



**వెలుగోడు, ఏప్రిల్ 24 (నంది పత్రిక):** సీపీఐ (ఎం.ఎల్) కేంద్ర కమిటీ నాయకుడు, రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అమరుడు మండ్ల సుబ్బారెడ్డి గారి 25వ వర్ధంతి నంద్యాల జిల్లా వెలుగోడు పట్టణంలో అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మండ్ల రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజలను ఉచితాల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని తెలిపారు. ప్రజలని బహుళజాతి సంస్థలకు, పారిశ్రామికవేత్తలకు అప్పగిస్తున్నారని ఆరోపిస్తూ, ప్రజల చైతన్యంతో విప్లవ పోరాటాల ద్వారా తమ హక్కులను సాధించుకోవాలని పేర్కొన్నారు.తెలుగు గంగ టైం స్కేల్ సిబ్బంది సంఘ ప్రధాన కార్యదర్శి బి. సురేష్ మాట్లాడుతూ, ప్రాజెక్టు నిర్వాసితుల హక్కుల సాధనలో కామ్రేడ్ సుబ్బారెడ్డి కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. సిబ్బంది సంఘటితంగా పోరాటం చేయడం ద్వారానే సేవల క్రమబద్ధీకరణ సాధ్యమైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుగంగ టైం స్కేల్ సిబ్బంది సంఘ ప్రతినిధులు టి.ఎస్.వి. సుబ్బారావు, సి.హెచ్. వీరభద్రుడు, కె. మల్లేశ్వర్, ఎం. మద్దిలేటి, వై. ప్రతాప్, పి. ఎల్ల సుబ్బుడు, జి. జయరాజు పాల్గొని అమరుడికి విప్లవ జోహార్లు అర్పించారు.హాజరైన వారందరికీ అమరుడి కుమార్తె శారద, అల్లుడు జయరాం రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.




# నంద్యాలలో 'దళిత క్రైస్తవుల గర్జన' పోస్టర్‌ను విడుదల చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 24 ( నంది పత్రిక )**నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో 'చలో నంద్యాల - దళిత, క్రైస్తవుల గర్జన' కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ దళిత క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం మరియు వారి హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. వచ్చే మే 09, 2026 (శనివారం) ఉదయం 9:00 గంటలకు నంద్యాలలోని దేవనగర్, ఎస్.పి.జి గ్రౌండ్స్ నందు గల రైడర్ మెమోరియల్ హాల్‌లో ఈ భారీ బహిరంగ సభ జరగనుందని తెలిపారు. దళిత క్రైస్తవ సోదర సోదరీమణులు అందరూ తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఒకరికి ఒకరు సహకరించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృపాకర్, రాజ్ మహేంద్ర, కార్యక్రమ కన్వీనర్లు యనమల రాజ్‌కుమార్, వెల్పుల విజయ్‌కుమార్, టిడిపి నాయకులు జార్జ్ ఇమ్మాన్యుయేల్, సౌభాగ్య, సురేష్ మరియు వివిధ దళిత, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ గర్జన సభకు దళిత క్రైస్తవ సోదర సోదరీమణులు, మేధావులు, రాజకీయ నాయకులు, యువత మరియు ప్రజా సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. సభకు విచ్చేసే వారందరికీ భోజన వసతి కల్పించబడుతుందని వారు తెలియజేశారు.



# కోవెలకుంట్ల మండలం లోని ప్రజా సమస్యలపై ఎంపీ కి వినతి

**కోవెలకుంట్ల ఏప్రిల్ 24నందిపత్రిక** కోవెలకుంట్ల మండల ప్రజల సమస్యల పై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి శుక్రవారం వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం లో పేర్కొన్న సమస్యలను ఆయన ఈ విదంగా వివరించారు.గుంటూరు- తిరుపతి -గుంటూరు రైలు నెంబరు 17261/17262 కు కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ నందు శాశ్వతంగా నిలిచేలా ( స్టాప్ )ను కల్పించడం అలానే త్వరలో తిరగబోతున్నటువంటి చర్లపల్లి తిరుపతి చెర్లపల్లి(07000/07002) స్పెషల్ రైళ్లకు కోవెలకుంట్ల నందు నిలుపుదల (స్టాప్) చేసేలా చర్యలు తీసుకొనటం దాదాపు లక్ష జనాభా కలిగినటువంటి కోవెలకుంట్ల మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ నందు రిజర్వేషన్ కౌంటర్ సౌకర్యం ఏర్పరచడంకోవెలకుంట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ నందు మౌలిక సదుపాయాలైనటువంటి త్రాగునీరు మరియు సౌచాలయాలను (టాయిలెట్లు) మెరుగుపరచాలని అదేవిదంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా వేదికపై నిర్మిస్తామంటూ వాగ్దానం చేసిన జోలదొరాసి రిజర్వాయర్ నిర్మాణ సమస్యను రాష్ట్ర ప్రభుత్వాం దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన నిర్మించేలా చర్యలు చేపట్టడం .ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నటువంటి కల్వకుర్తి తిరుపతి హైవే 167కే ను నాలుగు వరసల జాతీయ రహదారిగా విస్తరించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ఇదివరకే ప్రతిపాదించబడినటువంటి ఆళ్లగడ్డ ప్యాపిలి (సూరత్ చెన్నై హైదరాబాద్ బెంగళూరు ఎక్స్ప్రెస్ వే లను కలిపే మార్గం) కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిర్మించేలా చర్యలు చేపట్టేలా కృషి చేయాలని వినతిపత్రం లో కోరినట్లు తెలిపారు.



## జయమంగళ వెంకటరమణ రాజీనామా తిరస్కరణ...
## మండలి చైర్మన్ పై వేపాడ చిరంజీవి ఫైర్

ఎమ్మెల్సీ పదవికి సభ్యులు చేసిన రాజీనామాలను శాసనమండలి చైర్మన్ (కె.మోషేను రాజు) తిరస్కరించడం పూర్తిగా అప్రజాస్వామికమని, ఆయన తీరులోనే సహేతుకత లేదని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. చైర్మన్ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. "ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో పాటు కర్రి పద్మశ్రీ, మర్రి రాజశేఖర్ సహా ఆరుగురు సభ్యులు వైసీపీకి, తమ ఎమ్మెల్సీ పదవులకు 2024 నవంబర్‌లోనే రాజీనామా చేశారు. దాదాపు ఏడాది గడిచినా, సభలో స్వయంగా లేచి నిలబడి అభ్యర్థించినా చైర్మన్ నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంలో జయమంగళ కోర్టును ఆశ్రయించగా, కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయని చైర్మన్‌కు 2025 సెప్టెంబర్‌లో రూ.10,000 జరిమానా

# పెట్రోలు బంకుల్లో ముందస్తు బుకింగ్.





**చీటీల ద్వారా పెట్రోల్ డీజిల్ పంపిణి.**

**బ్లాక్ మార్కెట్కు తరులుతున్న పెట్రోల్ డీజిల్.**

**ఉద్యోగులకు సామాన్యులకు అందని పెట్రోలు , డీజల్.**

**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 24 (నంది పత్రిక):** ప్రభుత్వము పెట్రోల్ డీజిల్ కొరత లేదని చెబుతున్నప్పటికీ పెట్రోల్ డీజిల్ వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి అధిక రేట్లకు విక్రయించుకుంటున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రం రుద్రవరంలో రెండు పెట్రోలు బంకులు ఉన్నాయి. ఈ బంకుల్లో పెట్రోలు డీజిల్ కొనుగోలు చేయాలంటే ముందస్తుగా నిర్వాహకుల దగ్గర డబ్బులు చెల్లించి బుకింగ్ చేసుకొని పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నిబంధనల ప్రకారము పెట్రోల్ డీజిల్ బంకుల్లో ఎటువంటి ముందస్తు బుకింగ్ చేసుకోకుండా పెట్రోల్ డీజిల్ విక్రయించాల్సి ఉంది. నిర్వాహకులు మాత్రమే ఇష్టానుసారంగా పెట్రోల్ డీజిల్ ల విక్రయాలను జరుగుతూ ఉండడంతో సామాన్య ప్రజలకు పెట్రోల్ , డీజిల్ అందడం లేదు. ఎవరైతే ముందస్తుగా డబ్బులు చెల్లించి పెట్రోలు బంకుల యజమానుల దగ్గర బుకింగ్ చేసుకుంటా రో వారి కె డీజిల్ పెట్రోలు అందుతుంది. గత పది రోజుల నుంచి రుద్రవరం మండలంలో నరసాపురం, ఎల్లా వత్తుల, రుద్రవరం గ్రామాల్లో 5 పెట్రోల్ బంకులు ఉండగా 3 నుంచి 4 రోజుల దాకా పెట్రోలు బంకు లలో డీజిల్ పెట్రోలు లేదంటే మూత వేస్తున్నారు. దీంతో వినియోగదారులు బ్లాక్ మార్కెట్లో అధిక రేటు చెల్లించి పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేస్తున్నారు. బ్లాక్ మార్కెట్లో పెట్రోలు రూ 150, డీజల్ రూ 130 లకు విక్రయిస్తున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పెట్రోలు బంకుల దగ్గర పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు.

**పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చూస్తాం... తాసిల్దార్ నాగ వీణ.** రుద్రవరం మండలంలో పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా వినియోగదారులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ నాగవీణ తెలిపారు. పెట్రోల్ బంకుల్లో ముందస్తు డబ్బులు చెల్లించి క్యాన్లకు డీజిల్ పెట్రోలు పట్టకుండా చర్యలు తీసుకుంటాం. ఎవరైనా బ్లాక్ మార్కెట్లో పెట్రోల్ డీజిల్ అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పెట్రోల్ డీజిల్ స్టాకు పెట్టి అధిక ధరలకు విక్రయిస్తే అటువంటి వారిపై చర్యలు తప్పమన్నారు. కొన్ని పెట్రోల్ బంకుల్లో పంట పొలాల్లో రైతులు వరి పంట కోత మిషన్ కోసం డీజల్ క్యాన్ లలో తీసుకొని వెళ్తున్నారని పెట్రోల్ బంకు నిర్వాహకులు చెబుతున్నారన్నారు. పెట్రోల్ డీజిల్ క్యాన్లలో నింపకుండా చర్యలు తీసుకుంటామన్నారు.



## రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలి.




**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 24 (నంది పత్రిక):** రైతులు రసాయనక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని యాగంటి పల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రమణయ్య, బాలరాజు, ఉద్యాన శాస్త్రవేత్త ఆదినారాయణ పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్, వ్యవసాయ అధికారి సుమతి అన్నారు. శుక్రవారం రుద్రవరంలోని ప్రాంతీయ పశు వైద్యశాల ఆవరణలో యాగంటి పల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సమగ్ర ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో మట్టినమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేయించుకున్నట్లైతే రసాయన ఎరువులమీద ఖర్చు తగ్గించవచ్చు అన్నారు. సేంద్రీయ ఎరువుల వాడకం వల్ల భూసారం పెరిగి, నేల ఉత్పాధక శక్తితో పాటు రసాయనిక ఎరువుల వినియోగ సామర్థ్యం పెరుగుతుందన్నారు. తద్వారా రసాయనిక ఎరువుల వాడకం తగ్గించవచ్చు అన్నారు.పంట వ్యర్థాలను, పచ్చిరొట్ట ఎరువులను భూమిలో కలియ ధున్నటం వల్ల నేలలో సేంద్రీయ కర్భనము పెరిగి నేల బౌతిక, రసాయనిక మరియు జీవసంబంద లక్షణాలు మెరుగుపడతాయన్నారు. పంటకు కావలసిన అన్నీ పోషకాలను అందించుటకు సేంద్రీయ ఎరువులైన పశువుల ఎరువు, పిండి ఎరువులు, వర్మి కొంపోస్ట్ , పచ్చి రొట్ట ఎరువులు మొ.లగునవి వాడకం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడి, పంట దిగుబడి పెరగడమే గాక ఆదిక నికర ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం కృషి విజ్ఞాన కేంద్రం ఇంచార్జ్ నరేష్ రైతులు పాల్గొన్నారు.

## పెట్రోల్ పంపును తనిఖీ చేసిన తహసిల్దార్

**- ఉమారాణి**



**కొత్తపల్లి – నంది పత్రిక:** మండలంలోని శివపురంగ్రామంలో ఉన్న ఎల్.ఎస్. గౌడ్ ఫ్యూర్ ఫ్యూయాల్స్ పెట్రోల్ పంపును తహసిల్దార్ ఉమారాణి తనిఖీ చేశారు. ముందుగా పెట్రోల్ పంపు అధినేత లింగస్వామి గౌడ్ తో కలిసి పెట్రోల్ డీజిల్ స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి పెట్రోల్, డీజిల్ ఎంత మేరకు ఉందన్న సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు పెట్రోల్ కొరతపై వస్తున్నటువంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దు అన్నారు పెట్రోల్ డీజిల్ సమయానికి అందుతుంది అన్నారు. ఇప్పటికే పెట్రోల్ డీజిల్ వాహనదారులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంది అన్నారు. వాహనదారులు రైతులు ప్రజలు తమకు అవసరమైనంత మేరకు వాడకం జరుపుకోవాలని సూచించారు. అవసరం లేకుండా పెట్రోల్ డీజిల్ స్టాక్ పెట్టుకోవడం వల్ల ఇతరులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ అధికారుల ఆదేశాలు పాటిస్తూ పెట్రోల్ డీజిల్ కొరతపై ఇతరులను ఇబ్బందులు కనిపించవద్దన్నారు

## వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మహానంది ఏప్రిల్ 24 (నంది పత్రిక):–** ఆందోళనకర స్థాయిలో ఎండలు, వడగాడ్పులు వీస్తున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేణు కార్తికేయ పేర్కొన్నారు. మహానంది మండలం కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని శ్రీ అంకాల పరమేశ్వరి దేవి ఆలయం ఆవరణలో వడదెబ్బ లక్షణాలు–తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.పిల్లలు,వృద్ధులు, గర్భిణుల విషయంలో మరింత అప్రమత్తత ఉండాలన్నారు.వడదెబ్బ వల్ల కొన్నిసార్లు ప్రాణాపాయ పరిస్థితికి దారి తీస్తుందని,తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.డీ హైడ్రేషన్ గురికాకుండా ఓఆర్ఎస్ ద్రావణం,తగినంత నీరు తీసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంటి ఆవరణలో చెట్లను పెంచాలి,వాటిని సంరక్షించాలన్నారు.అవకాశం ఉంటే ఇంటి ఆవరణలో తాటాకు గుడిసెలు ఏర్పాటు చేసుకొని సేదతీరే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ అమీనాబీ,ఏఎన్ఎం దుర్గాదేవి, వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు.



## 26న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు విజయవంతం చేయండి.



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 24 (నంది పత్రిక):** ఈనెల 26వ తేదీ ఆదివారం నాడుశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు ఏదుల బ్రహ్మానందరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రుద్రవరంలోని భాస్కర నందీశ్వర ఆలయంలో వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం 14 వ ఆరాధన ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకం నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు భోజన వసతి కల్పించడం జరిగిందన్నారు. కావున గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పెట్రోల్ బంకులను తనిఖీ చేసిన తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 24 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని పలు పెట్రోల్ బంకులను మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని ఇండియన్ ఆయిల్, ఎస్సార్ పెట్రోల్ బంకు, తదితర దుకాణాలలో స్టాక్ వివరాలను పరిశీలించారు. కొన్నిచోట్ల స్టాక్ ఉండి కూడా లేదని బోర్డు డిస్ప్లే చేసినట్లు ఎమ్మార్వో తనిఖీలలో వెలుగు చూసింది. కొన్నిచోట్ల ఎమర్జెన్సీ సర్వీసులు అంబులెన్స్లకు మాత్రమే పెట్రోలు అందుబాటులో ఉన్నట్లు బంకుల యజమానులు ఎమ్మార్వోకు తెలిపారు. ఆర్ఐ చంద్రనాయక్ వీఆర్వోలు తులసి, అంజి పాల్గొన్నారు



# బండి ఆత్మకూరులో పోలీసుల అవగాహన సదస్సు





**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 24:** సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, అటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని నంద్యాల మహిళా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జయరాములు, బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ మహిళలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సాయంత్రం బండి ఆత్మకూరు లోని జనార్దన్ స్వామి దేవాలయంలో మహిళా చట్టాలు, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారికి వివరించేందుకు గాను అవగాహన సదస్సులు నిర్వహించారు. పోక్సో చట్టాలు, సోషల్ మీడియా ద్వారా వచ్చే సమస్యలు తదితర వాటి గురించి మహిళలకు వివరించారు. అపరిచిత వ్యక్తులకు సెల్ ఫోన్లు ఇవ్వరాదని, ఒకవేళ వారికి ఇచ్చినట్లయితే సెల్ ఫోన్ తీసుకొని నేరాలుకు పాల్పడే అవకాశం ఉందని అన్నారు. సమాజంలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వ్యక్తులను మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు.

శక్తి యాప్ యొక్క ప్రాధాన్యత గురించి మహిళలకు వారు వివరించారు. కార్యక్రమంలో, మహిళ పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ జయలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ మద్దయ్య, ఈశ్వరయ్య,భూమా కుమారి, శ్రీదేవి లతోపాటు, బండి ఆత్మకూరు ఎస్ఐ అక్బర్, పోలీసులు శివలింగం,సురేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడి టీచర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**ఏఎస్పీ జావలి వస్తారని...**

బండి ఆత్మకూరులో మహిళల చట్టాలు, సైబర్ నేరాల గురించి, వివరించేందుకు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ జావలి వస్తారని బండి ఆత్మకూరు పోలీసులు రెండు గంటల ముందే ప్రకటించారు. ఈ తరుణంలోనే ఎస్ఐ జగన్మోహన్, పోలీసులు, మహిళలను పెద్ద ఎత్తున సమీకరించి అవగాహన సదస్సుకు వచ్చేలా ఏర్పాటు చేశారు. ఆఖరి క్షణంలో అనుకొని విధంగా జిల్లా అడిషనల్ ఎస్పీ అవగాహన సదస్సుకు హాజరు కాలేకపోయారు. ఈ నేపథ్యంలో సిఐ జయ రాములు, బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్ అవగాహన సదస్సును నిర్వహించాల్సి వచ్చింది. అడిషనల్ ఎస్పీ సదస్సుకు రాకపోవడంతో మహిళలు ఒకింత నిరుత్సాహానికి గురయ్యారు.

## జనసేన నాయకుని తండ్రికి ఇందిరమ్మ పరామర్శ



**బనగానపల్లె ఏప్రిల్ 24నందిపత్రిక** బనగానపల్లె నియేజకవర్గ ఇంచార్జ్ భాస్కర్ తండ్రి శ్రీ క్రిష్ణమూర్తి ప్రమాదవశాత్తు కిందపడడంతో కాలుకు ఫ్రాక్చర్ అయి శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి శుక్రవారం భాస్కర్ నివాసానికి వెళ్లి చికిత్స చేయించుకున్న భాస్కర్ తండ్రిని పరామర్శించి, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## విజయసాయిరెడ్డి నివాసంలో ముగిసిన ఈడీ సోదాలు

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసులో భాగంగా మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నిర్వహించిన సోదాలు ముగిశాయి. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న ఆయన ఇంట్లో శుక్రవారం ఉదయం ప్రారంభమైన తనిఖీలు సుమారు 13 గంటల పాటు కొనసాగి సాయంత్రం వేళకు ముగిశాయి.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019–2024) మద్యం విధానంలో వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఈడీ అనుమానిస్తోంది. డిజిటల్ చెల్లింపులను నిరుత్సాహపరిచి, కేవలం నగదు లావాదేవీల ద్వారా వచ్చిన సొమ్మును షెల్ కంపెనీలకు మళ్లించి మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఈడీ దర్యాప్తు ముమ్మరం చేసింది.సోదాల సమయంలో ఇంట్లోనే ఉన్న విజయసాయి రెడ్డిని అధికారులు మద్యం పాలసీ రూపకల్పన, ఆర్థిక లావాదేవీలపై ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఆయన ఇంట్లోని పలు కీలక పత్రాలతో పాటు ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వీటిలోని డేటాను విశ్లేషించడం ద్వారా ఈ కేసులో కీలక ఆధారాలు లభిస్తాయని ఈడీ భావిస్తోంది. ఈ కేసులోని ఇతర నిందితుల ఇళ్లలో కూడా ఈడీ సోదాలు చేపట్టింది. ఈ సోదాలు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని వైసీపీ ఆరోపిస్తుండగా, ప్రభుత్వ ధనాన్ని దోచుకున్న వారిని వదిలిపెట్టవద్దని అధికార కూటమి నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసులో లభించే ఆధారాలను బట్టి మరికొందరు కీలక నేతలకు కూడా నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఏప్రిల్ 30న జరిగే జిల్లా జనరల్ జనరల్ బాడీ సమావేశాలు జయప్రదం చేయండి

### ఏ ఐ వై యఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** ఏప్రిల్ 30వ తేదీన కర్నూల్ నగరం లో జరిగే ఏఐవైఎఫ్ జిల్లా జనరల్ బాడీ సమావేశాలు జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు పిలుపునిచ్చారు శుక్రవారం స్థానిక సి ఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ నగర ఆఫీస్ బేరర్స్ సమావేశం నగర అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మాజీ జిల్లా కార్యదర్శి, సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ రాయలసీమ ముఖ ద్వారమైన కర్నూలు జిల్లా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని అందుకు పాలకుల నిర్లక్ష్యమే కారణమని వారు విమర్శించారు, ఎన్నికల అప్పుడు జిల్లా అభివృద్ధి గురించి అనేక హామీలు ఇచ్చే నాయకులు అధికారం చేపట్టిన వెంటనే వాటిని మర్చిపోతున్నారు అన్నారు కర్నూలు జిల్లాకు కుత వేటు దూరంలో ఉన్న ఓర్వకల్లును పారిశ్రామిక హక్కుగా ప్రకటించి పరిశ్రమల పేరుతో రైతుల నుండి భూములు లాక్కుంటున్నారు తప్ప స్థానిక యువతకు ఎంతమందికి ఉద్యోగా అవకాశాలు కల్పించారో స్పష్టత లేదన్నారు, అదేవిధంగా పత్తికొండలో టమోటా జ్యూస్ పరిశ్రమ, ఎమ్మిగనూరులో టెక్స్టైల్స్ పరిశ్రమ, కర్నూల్ నగర సమీపంలో రైల్వే వ్యాగన్ పరిశ్రమలు పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎక్కడ వేసిన గొంగళి అక్కడ ఈ విధంగా ఉదని విమర్శించారు ఉన్నత చదువులు చదివిన కర్నూలు జిల్లా యువకులకు స్థానికంగా ఉద్యోగ అవకాశాలు లేక వేరే రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని, ఇలాంటి పరిస్థితులు పోవాలంటే పోరాటాల తరలి సాధ్యమని జిల్లాలో ఉన్న నిరుద్యోగులు అందరూ ఏఐవైఎఫ్ జెండా పట్టి పోరాటాలు కోనసాగించాలని వారు పిలుపు నిచ్చారు అదేవిధంగా జిల్లాలో సాగు, తాగునీటి సమస్య పరిష్కారం కావాలంటే వేదవతి, గుండ్రేవుల, ఆర్డిఎస్ కుడి కాలువ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలయితా ఉన్నా వాటికి నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ ఉంటే జిల్లా ప్రజా ప్రతినిధులు మాత్రం కూటమి నాయకుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారి జిల్లా అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు వండుపడ్డారు, జిల్లాలో నూతన పరిశ్రమలలో యువతకు ఉద్యోగ అవకాశాలు కావాలన్నా రావాలన్న, జిల్లాలో సాగు తాకు నీటి సమస్య పరిష్కారం కావాలన్నా ప్రజా పోరాటాల ద్వారా సాధ్యమని అందుకు ఏఐవైఎఫ్ గా పోరాటాల నిర్వహించేందుకు భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించడానికి ఏప్రిల్ 30వ తేదీన కర్నూల్ నగరంలో జరిగే జిల్లా జనరల్ బాడీ సమావేశం వేదిక కానున్నది కావున ఈ సమావేశంలో జిల్లా నలమూలల నుండి అధిక సంఖ్యలో నిరుద్యోగులు యువతి,యువకులు, ఏఐవైఎఫ్ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న, నగర ఆఫీస్ బేరర్స్ చంటి, అఖిల్, వీరయ్య, రవి, రసూల్, ప్రభాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# 75 ఏళ్లు దాటిన వారికి పదవులు టికెట్లు ఇవ్వకూడదన్న

# నియమం ఏమైంది మోడీ, అమిత్ షా?

### ప్రధాని సీటుపై ఆశ తీరడం లేదా

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

### శ్రీమతి మీసాల సుమలత

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** 75 ఏళ్లు దాటిన వారికి పదవులు, టికెట్లు ఇవ్వకూడదన్న నియమం ఏమైంది మోడీ, అమిత్ షా? ప్రధాని సీటుపై ఆశ తీరడం లేదా అని కర్నూలు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మీసాల సుమలత ప్రశ్నించారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో సుమలత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సోనియా గాంధీ ప్రధాని పదవిని వదులుకున్నారు. ప్రజా సంక్షేమ పాలనే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పదవులు ఆశించకుండా పనిచేస్తుంది. రిటైర్మెంట్ రూల్స్ పాటించరా మోడీ 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్ డి ఏ కేంద్ర ప్రభుత్వ ప్రధానిగా నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీలో 75 ఏళ్లు నిండిన నాయకులకు పదవులు లేదా




టికెట్లు ఇవ్వ కూడదనే అనధికార నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు పాటించడం లేదని మీసాల సుమలత ప్రశ్నించారు. క్రియాశీల, రాజకీయాల నుండి లేదా ఎన్నికల పోటీ నుండి బిజెపిలో 75 ఏళ్లు నిండిన నాయకులను పక్కన పెట్టాలి అన్న అనధికార నియమం భారతీయ జనతా పార్టీలో ప్రధాని మోడీ గాలికి వదిలేశారని ఎద్దేవ చేశారు. 17-09-2025 నాటికి ప్రధాని మోడీకి 75 ఏళ్లు నిండాయని, మోదీ, అమీషా లు తెచ్చిన అనధికార నియమం పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే మోదీ ప్రధాని పదవి నుంచి దిగిపోవాలని తెలిపారు. 75 ఏళ్ల సాకుతో లాల్ కృష్ణ అద్వానీ, సుమిత్ర మహాజన్, మురళి మనోహర్ జోషి వంటి సీనియర్ నాయకులను పక్కన పెట్టిన విషయాన్ని మీసాల సుమలత గుర్తు చేశారు. 75 ఏళ్ల నియమం రాజ్యాంగ బద్ధమైన పదవులకు వర్తించదని, బిజెపి పార్టీ అంతర్గత నిర్ణయమని చెప్పడం హాస్యాస్పదమన్నారు. 75 ఏళ్ల నియమం ప్రధాని మోడీకి వర్తించదని, మోడీనే ప్రధానిగా కొనసాగుతారని పార్టీ వర్గాలు భావించడం సీనియర్లను అవమానించడమేనన్నారు. అనంతరం ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో నిన్న గ్యాస్ కొరతతో, నేడు పెట్రోలు కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేంద్ర, రాష్ట్ర కూటమి ప్రభుత్వాలకు చీమకుట్టినట్లైనా లేదని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో చాంద్ భాషా, లతీఫ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ దినోత్సవం లో ప్రోత్సాహం కరువు

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 24:** పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా అటు అధికారులకు, ఇటు ప్రజా ప్రతినిధులకు ప్రోత్సాహం కరువైంది. గ్రామీణ ప్రాంతాల నిర్ణయాధికారంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో పంచాయతీరాజ్ సంస్థలు కీలక పాత్ర వహించాల్సి ఉంది. 1993లో 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోకి వచ్చిన సందర్భంగా, గ్రామీణ స్థానిక సుపరిపాలన ను బలోపేతం చేయడానికి, వికేంద్రీకృత పాలన గుర్తించడానికి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పాటిస్తారు. 1992లో చేసిన రాజ్యాంగ సవరణ చట్టం 1993 ఏప్రిల్ 24 న అమలులోకి వచ్చింది. మొదటి పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని 2010 ఏప్రిల్ 24న అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల సంక్షేమం అభివృద్ధి, గ్రామ స్వరాజ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పంచాయతీరాజ్ వ్యవస్థ పని చేయాల్సి ఉంది. ఉత్తమ పనితీరు కనబరిచిన గ్రామపంచాయతీలకు అవార్డులను అందజేసే ప్రక్రియను కూడా చేపట్టాల్సి ఉంది. గ్రామ సభలను నిర్వహించి గ్రామాభివృద్ధి ప్రణాళికలపై చర్చించాల్సి ఉంది. ఇటువంటి ప్రణాళికలకు ప్రభుత్వం కానీ అధికారులు కానీ తిలోదకాలు ఇచ్చారు. గత ఐదేళ్ల కాలం నుండి ఉత్తమ పంచాయతీలకు అవార్డులు ప్రకటించిన దాఖలాలు లేవు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ గత ప్రభుత్వాల దారిలోనే పయనిస్తున్నాయి. అవార్డులు వస్తాయి, అవార్డులతో పాటు ప్రత్యేక నజరాన వస్తుంది. దీనివల్ల గ్రామాలు అభివృద్ధి చేసుకోవచ్చని ఐదేళ్ల కాలంలో పనిచేసిన సర్పంచ్లందరూ ఎదురుచూసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం. గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలం మొన్నటికి మొన్న తీరిపోవడంతో అవార్డుల ఎంపిక కూడా అటకెక్కినట్లుగా మారింది. వీరి స్థానంలో ప్రత్యేకంగా ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించినప్పటికీ, చాలామంది అధికారులకు పంచాయతీ వ్యవస్థపై అవగాహన లేకపోవడంతో వారు కూడా పంచాయతీ కార్యదర్శులపైనే ఆధార పడాల్సి వస్తూ ఉంది. శుక్రవారం నిర్వహించిన పంచాయతీరాజ్ దినోత్సవం బండి ఆత్మకూరు మండలంలో మొక్కుబడిగా సాగింది. కొన్ని పంచాయితీలలో హరిత రాయబారులను సన్మానించి కార్యక్రమాన్ని మమ అనే రీతిలో నిర్వహించారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గత ఏడాది పలువురు కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. ఈ ఏడాది మాత్రం ఆ ఊసే లేకపోవడం కొసమెరుపు.




# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన జగన్మోహన్ రెడ్డి కి అభివృద్ధి గురించి అడిగే అర్హత లేదు :::

### కూడా చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** ఒక్క అవకాశం ఇస్తే ప్రజలకు అండగా ఉంటానని చెప్పి అధికారంలోకి వచ్చిన వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, తన ఐదు సంవత్సరాల పాలనలో రాయలసీమ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, ఈ ప్రాంతాన్ని సర్వనాశనం చేశారని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తీవ్రంగా విమర్శించారు. కర్నూలులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాయలసీమకు తగిన ప్రాధాన్యం ఇవ్వకుండా, సాగు నీరు, పరిశ్రమలు, ఉద్యోగాల విషయంలో అన్యాయం చేశారని ఆరోపించారు. ముఖ్యంగా నీటి ప్రాజెక్టులు నిలిచిపోయి, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాయలసీమకు తీవ్ర అన్యాయం చేసిన వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, తనను రాయలసీమ బిడ్డగా చెప్పుకునే అర్హత కూడా లేదని “జగన్ రెడ్డి పులివెందుల పులి కాదు, పులివెందుల పిల్లి” అని ఘాటుగా వ్యాఖ్యానించారు.తన ప్రభుత్వ హయాంలో సొంత జిల్లా కడప, అన్నమయ్య ప్రాజెక్టు పరిసరాల్లో వైసీపీ నాయకులు అక్రమంగా ఇసుక తరలిస్తున్నా జగన్ రెడ్డి ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇసుక మాఫియాను ప్రోత్సహించింది ఆయనేనని ఆరోపించారు. రాష్ట్రానికి జగన్ రెడ్డి ప్రమాదకరమని, హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. రాయలసీమ బిడ్డ అయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయలసీమను సస్యశ్యామలం చేసే దిశగా కృషి చేస్తుంటే, ఆయనపై విమర్శలు చేయడం విడ్డూరమని అన్నారు. రాయలసీమ ప్రజల ఆకలి, దాహ సమస్యలను పరిష్కరించగల నాయకుడు చంద్రబాబునాయుడే అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు కేంద్ర అనుమతులు లేకుండానే తెలుగు గంగ ప్రాజెక్టును పూర్తి చేసి రాయలసీమను కాపాడటంతో పాటు మద్రాసుకు నీరు అందించారని గుర్తు చేశారు. అనంతరం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబునాయుడు హంద్రీ-నీవా ప్రాజెక్టును పూర్తి చేసి రాయలసీమలో నీటి కొరతను తగ్గించి వ్యవసాయం మరియు జీవన ప్రమాణాలను మెరుగుపరిచారని తెలిపారు. తుంగభద్ర డ్యామ్ గేట్ దెబ్బతిన్న సందర్భంలో చంద్రబాబునాయుడు వెంటనే స్పందించి ఇంజనీరు కన్నయ్య నాయుడు ద్వారా పనులు పూర్తి చేయించి ఎలాంటి నష్టం జరగకుండా కాపాడారని అన్నారు. త్వరలో పోలవరం ప్రాజెక్టు పూర్తై లక్షల ఎకరాలకు నీరు అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాబట్టి అవగాహన లేకుండా వైసీపీ నాయకులు చంద్రబాబునాయుడు పై అసత్య ఆరోపణలు చేయవద్దని హెచ్చరించారు.



# జులైలో మళ్లీ రాజకీయాల్లోకి వస్తున్నా: ఈడీ సోదాల అనంతరం విజయసాయి సంచలన ప్రకటన

మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి ఏపీ రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే జులై నెల నుంచి తాను మళ్లీ క్రియాశీల రాజకీయాల్లోకి వస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ మద్యం కేసులో భాగంగా తన నివాసంలో ఈడీ సోదాలు ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాజకీయాల్లోకి పునరాగమనం చేయడమే కాకుండా, త్వరలోనే మీడియా రంగంలోకి కూడా అడుగుపెడుతున్నట్లు విజయసాయి రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీపై విమర్శలు చేశారు. గత ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో మరో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవించాల్సిన అవసరం ఉందని అన్నారు. అంతకుముందు తన నివాసంలో జరిగిన ఈడీ సోదాలపై ఆయన స్పందించారు. అధికారుల సోదాల్లో ఎలాంటి ఆధారాలు లభించలేదని, తన వద్ద ఏమీ దొరకలేదని విజయసాయి రెడ్డి స్పష్టం చేశారు. అయితే, ఈడీ తనను విచారణకు పిలిచే అవకాశం ఉందని అన్నారు.

# ప్రజల భాగ్యస్వామ్యంతో గ్రామ అభివృద్ధి సాధ్యం...

**మహానంది ఏప్రిల్ 24 (నంది పత్రిక):-** ప్రజల భాగ్యస్వామ్యంతో గ్రామ అభివృద్ధి సాధ్యమని పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ పేర్కొన్నారు.మహానంది స్వర్ణ సచివాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణ,పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి, స్వచ్ఛతను పెంపొందించాలన్నారు. అనంతరం ప్రజలకు డస్ట్ బిన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో చలమయ్య, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున రావు,కుంచపు రమణ, పటాల శ్రీనివాసులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మరియు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు.గ్రామాల అభివృద్ధిపై చర్చించారు.




# హైవే గ్రామాల్లో నిలువ నీడ కరువు

### బస్సు షెల్టర్లు లేక ప్రయాణికుల అవస్థలు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు

### బస్సు షెల్టర్ల స్థలాల కోసం త్వరలో హైవే అధికారులతో సమావేశం

### ఎంపీడీవో సి శివ మల్లేశ్వరప్ప



**శిరివెళ్ల : (నంది పత్రిక)** వాహన రాకపోకలు ప్రయాణికుల రద్దీతో నిత్యం జన సమూహాలను తలపించే రాయలసీమ ఎక్స్ప్రెస్ హైవే బస్ స్టాపుల వద్ద నిలువ నీడ కరువై తీవ్ర అవస్థలు పడాల్సి వస్తున్నదని హయానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిరివెళ్ల మండల పరిధిలోని గోవిందపల్లి సిరివెళ్ల వెంకటాపురం ఎర్రగుంట్ల హైవే గ్రామాల వద్ద బస్సు సెంటర్లు లేకపోవడం ప్రయాణికులకు శాపంగా మారింది. సమీపంలోని వ్యాపార కేంద్రాల వారికి అసౌకర్యంగా తలెత్తి అసహనం వ్యక్తం చేయడం జరుగుతున్నదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాయలసీమ ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణ సమయంలో ఆరు వరుసల జాతీయ రహదారికి భూసేకరణ జరిగిందని నాలుగు వరుసల ఎక్స్ ప్రెస్ హైవేను పూర్తి చేశారని అన్నారు. ఆరు వరుసల జాతీయ రహదారి స్థలంలో కొందరు వ్యాపార కేంద్రాలు నిర్మించుకొని ఉండగా అధిక ఎండలకు వర్షాలకు కాల లేక వ్యాపార కేంద్రాల వద్దకు వెళితే ప్రయాణికుల పట్ల ఆగ్రహం చేయడం సర్వసాధారణం అయిపోతుందని అంటున్నారు.రాయలసీమ ఎక్స్ ప్రెస్ హైవే 40 జాతీయ రహదారి సమీపంలోని గ్రామాల ప్రజలు వారి వారి సొంత పనుల నిమిత్తం గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లాలన్నా బస్సుల ద్వారా ఆటోల ద్వారా పాఠశాలలకు వెళ్లాలంటే బస్టాప్ ల వద్ద నిలువ నీడ కరువై ఎండలో ఎదురుచూస్తూ వాడలో తడుస్తూ విద్య ఉద్యోగులు ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నామని అంటున్నారు. దొర్నిపాడు కోవెలకుంట్ల గోస్పాడు రుద్రవరం ఆళ్లగడ్డ తదితరమండలాల పరిధిలోని అనేక పల్లెలు 40వ జాతీయ రహదారికి సమీపంలో ఉన్నాయి. ఎర్రగుంట్ల వెంకటాపురం సిరివెళ్ల గోవిందపల్లి గ్రామాల పరిధిలోని ప్రయాణికులు ప్రజలు రోడ్లపై బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తుందనీ అంటున్నారు.జాతీయ రహదారిపై బస్సు షెల్టర్లు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత హైవే అధికారులు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు వాపోతున్నారు. అయితే సమీప గ్రామాలలోని బస్టాప్ ల వద్ద సర్వీస్ రోడ్డుపైనే నిలబడి బస్సుల కోసం వేచి నిరీక్షించాల్సి వస్తోందని. ప్రయాణికుల సౌకర్యార్థం ఆరు వరుసల రహదారి స్థలంలో బస్టాప్ ల వద్ద బస్సు సెంటర్లు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. సిరివెళ్ల మండలంలోని ప్రజలు బస్సుల కోసం నిరీక్షించాల్సిన సమయంలో విలువ నీడ కరువైందని బస్సు సెంటర్ల నిర్మాణం చేపట్టి నయం చేయాలని రంగాల జిల్లా కలెక్టర్ ద్వారా విన్నవించుకున్నారని ఎంపీడీవో సి శివ మల్లేశ్వరప్ప తెలియజేశారు.బస్సు సెల్టర్ ల నిర్మాణం కోసం హైవే అధికారుల అధికారుల ద్వారా స్థలాల ఎంపిక ప్రయత్నం జరుగుతున్నట్లు ఎంపీడీవో తెలియజేశారు. ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మాణ భూసేకరణ నిష్పక్షపాతంగా జరిగినప్పటికీ నాలుగు వరుసల హైవే నిర్మాణం మాత్రం యర్రగుంట్ల బస్ స్టాప్ 450 కిలోమీటర్ రాయి పరిధిలో రాజకీయ ఒత్తిళ్లకు లోనై ఒకవైపు అధికంగా స్థలం వదిలి మరోవైపు తమకు ఉన్నటువంటి ఆరు వరసల రహదారి స్థలంలోనే సర్వీస్ రోడ్లు నిర్మాణం చేపట్టారని తెలియజేశారు. ప్రయాణికు అవస్థలను గుర్తించి వెంటనే బస్సు సెంటర్ల నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

# రుద్రవరంలో వైభవంగా ఎల్లమ్మ తల్లి పూజలు

### భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామస్తులు

**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 24 (నంది పత్రిక):** మండల కేంద్రమైన రుద్రవరంలో శుక్రవారం ఎల్లమ్మ తల్లి దేవర పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య జరిగాయి. పూర్వం నుండి వస్తున్న ఆచారం ప్రకారం 'పెద్దమ్మ దేవర' ముగిసిన అనంతరం, గ్రామ దేవత ఎల్లమ్మకు ఈ విశేష పూజలను నిర్వహించారు. గ్రామ ఆచారాల్లో భాగంగా గ్రామ పెద్దలు, ఆయకట్టుదారులు కలిసి దున్నపోతును గ్రామ వీధుల్లో వైభవంగా ఊరేగించారు. ఊరేగింపు సాగుతున్నంత సేపు గ్రామస్తులు తమ ఇళ్ల వద్ద నిలిచి అమ్మవారి ప్రతిరూపంగా భావించి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ శివారులో కొలువై ఉన్న ఎల్లమ్మ తల్లి చెంతకు చేరుకుని అమ్మవారికి దున్నపోతును సమర్పించారు. సుఖశాంతుల కోసం ప్రార్థనలుగ్రామం పాడిపంటలతో వర్ధిల్లాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించేలా చూడాలని గ్రామస్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి విశేష అభిషేకాలు, అలంకరణలు మరియు నైవేద్యాలను సమర్పించారు. ఈ వేడుకలకు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనడంతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.





# చౌడేశ్వరి అమ్మవారికి విశేష పూజలు, పల్లకి సేవ

**బనగానపల్లె ఏప్రిల్ 24నందిపత్రిక** నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారి జన్మ నక్షత్రం పుష్యమి మరియు శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. కార్య నిర్వహణాధికారి శ్రీనివాస రెడ్డి ,ఆలయ చైర్మన్ నాగార్జున రెడ్డి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కుమార్ రెడ్డి పర్యవేక్షణతో ఉదయం విశేష పూజ ,విశేష హోమం నిర్వహించి సాయంత్రం పల్లకి సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమం లో భాగంగా ఆలయసిబ్బంది,వేదపండితులు,అర్చక,పూజారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేస్తున్నాం

## కొత్త పరిశ్రమలకు ప్రోత్సాహం
## అభివృద్ధి దిశగా జిల్లా
## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేసి, కొత్త పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి ఊతంగా మొత్తం రూ. 1.88 కోట్లు ప్రోత్సాహకాలు మంజూరు చేయడంతో పాటు, సామాజిక న్యాయం దృష్ట్యా ఎస్సీ వర్గానికి చెందిన పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ రూ. 2.88 కోట్లు ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ అందించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమలు మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ (జ×జూజ) సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకింగ్ ప్రతినిధులు మరియు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో పరిశ్రమల విస్తరణ, ఎగుమతుల పెంపు కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు అవసరమైన సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందించడం ద్వారా కొత్త పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇది జిల్లాలో ఆర్థికాభివృద్ధికి తోడ్పడటంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతుందని తెలిపారు. జిల్లా పరిశ్రమలు మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ ద్వారా మొత్తం 21 క్లెయిమ్స్‌కు సంబంధించి కోటి 88 లక్షల 48 వేలు విలువైన

**పరిశ్రమలకు ప్రోత్సాహకాలు.** జిల్లాలో ప్రోత్సాహకాలు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఇందులో భాగంగా...6 కంపెనీలకు ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద రూ. 28 లక్షల 85 వేలు8 కంపెనీలకు ఇంట్రెస్ట్ సబ్సిడీ కింద రూ. 39 లక్షల 80 వేలు 7 కంపెనీలకు సేల్స్ ట్యాక్స్ సబ్సిడీ కింద రూ. 1కోటి 88 లక్షల 43 వేలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

**ప్రధానమంత్రి విశ్వకర్మ యువజన.** ప్రధానమంత్రి



విశ్వకర్మ యోజన కార్యక్రమం కింద కర్నూలు జిల్లాలో సంప్రదాయ చేతివృత్తుల వారు మరియు కళాకారుల ఆర్థికాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపునకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ, మొత్తం రూ. 20.71 కోట్ల వ్యయంతో 8,475 యూనిట్లను పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చర్మ కారులు, బంగారు, మెదలగు పనివారు తదితర సంప్రదాయ వృత్తులలో నిమగ్నమైన వారికి ఆధునిక పరికరాలు, ఆర్థిక సహాయం, శిక్షణ అందించి వారి జీవనోపాధిని బలోపేతం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ఈ పథకం ద్వారా గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలు పెరిగి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా, ఎస్సీ వర్గానికి చెందిన పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహంగా రూ. 2 కోట్ల 88 లక్షలు మొత్తాన్ని ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇది వెనుకబడిన వర్గాల ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలో పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొత్త పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చి, స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కల్లూరు మండలం తటకనపల్లె గ్రామంలో ప్రజలకు మెరుగైన తాగునీటి సదుపాయం కల్పించేందుకు వాటర్ ట్యాంక్ నిర్వహణ పనులను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (జూ=) నిధుల ద్వారా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, జూ= నిధులను సమర్థవంతంగా వినియోగించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో తాజాగా మంజూరు పొందిన ఎంఓఏల పరిధిలో ఇప్పటివరకు 10 యూనిట్లలో ఫౌండేషన్ పనులు పూర్తయ్యాయని, మిగిలిన యూనిట్లలో కూడా ఫౌండేషన్ స్థాయిని వేగవంతంగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పరిశ్రమల స్థాపనలో ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. అలాగే పరిశ్రమలకు సంబంధించిన పన్నుల నిర్వహణ (టాక్స్ మేనేజ్‌మెంట్) పై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని, ఆదాయ వనరులు సక్రమంగా వినియోగించబడేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగకుండా పారదర్శకతతో వ్యవహరించాలని సూచించారు. సి.బి.యన్ విజన్ కార్యక్రమాల అమలులో సంబంధిత శాఖలు పరస్పర సమన్వయం చేసుకుని పనిచేయాలని, ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు పెంచే దిశగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. యువతను స్వయం ఉపాధి వైపు దారితీసే విధంగా "వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్" కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వ పథకాలు గ్రామ స్థాయికి సమర్థవంతంగా చేరేలా కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిఎం ఇండస్ట్రీస్ అశోక్ కుమార్, జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంఘ అధ్యక్షులు విజయకుమార్ , రాజా మహేంద్ర నాథ్ , కర్నూల్ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ ,కృష్ణ, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి , జెడి వ్యవసాయ శాఖ వరలక్ష్మి , ఏపీఎంఐపి పిడి సుధాకర్ , ఎల్డీఎం రామచంద్రరావు , మార్కెటింగ్ ఏడీ నారాయణమూర్తి, ఎస్సీ ట్రాన్స్కో మహేశ్వర్ రెడ్డి , డి సి ఎల్ వెంకటేశ్వర్లు, డిటిసి శాంతకుమారి , జడ్.ఎం మధుసూదన్ , పరిశ్రమల శాఖ డిడి లు జవహర్ బాబు, డేనియల్ , డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి,మాధురి, డిడి గ్రౌండ్ వాటర్ సునీల్ కుమార్, ఫైర్ ఆఫీసర్ అవినాష్ జయసింహా , ఏ. డి. హార్టికల్చర్ రాజా కృష్ణా రెడ్డి , డి ఎస్ డబ్ల్యు ఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## చలో విజయవాడ రిలే నిరహార దీక్షలు విజయవంత చేయాలి: ఫ్యాప్టో



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు డీఈఓ ఆఫీస్ ప్రాంగణంలో ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) చైర్మన్ ఎం మధుసూదన రెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు డివిజన్ సభ్య సంఘ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులకు ఉద్యమ కరపత్రాలను అందజేయడంతో పాటు, మూడంచల ఉద్యమ కార్యాచరణలో భాగంగా మూడోదశ కార్యక్రమం చలో విజయవాడ ధర్నా చౌక్ నందు ఏప్రిల్ 25, 26 మరియు 27 తారీకులలో నిర్వహించ తలపెట్టిన రిలే నిరాహార దీక్షకు మన కర్నూలు జిల్లా కేటాయింపు జరిగిన 26 వ తేదీ కర్నూలు జిల్లా నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కర్నూలు ఫ్యాప్టో చైర్మన్ యం . మధుసూదన రెడ్డి పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశానికి ఫ్యాప్టో సభ్య సంఘం నాయకులు యుటిఎఫ్ నుండి బి నవీన్ పాటిల్, రవికుమార్, ఏపీటీఎఫ్ 1938 నుండి ఎస్ ఇస్మాయిల్, మరియానందం, నరేంద్రనాథ్, ఏపీటీఎఫ్ 257 నుండి యోగేశ్వరుడు, జయరాముడు, డిటిఎఫ్ నుండి సుబ్బరాయుడు, ఆప్టా నుండి ఎం. నాగార్జున, మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం అయినది.

## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం..



**చాగలమర్రి ఏప్రిల్ 24నంది పత్రిక** మండల కేంద్రమైన చాగలమర్రిలోని ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో తాహిర్ హుస్సేన్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ ఇంజనీర్ కొండారెడ్డి, మండల ఇరిగేషన్ అధికారి హుస్సేన్, జూనియర్ అసిస్టెంట్ బషీర్, మండల కోఆర్డినేటర్ రాజ్ కుమార్, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఆదినారాయణ ఎంపిక.



**చాగలమర్రి ఏప్రిల్ 24నంది పత్రిక** మండల పరిధిలోని శెట్టివీడు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆదినారాయణ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ కార్యదర్శిగా ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో నారాయణను సత్కరించారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పథకాలను అమలుపరుస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకు విధులు నిర్వహిస్తున్న ఆదినారాయణ మరిన్ని ప్రశంస పత్రాలను అందుకోవాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాహిర్ హుస్సేన్, పిఆర్ ఇంజనీర్ కొండారెడ్డి, సచివాలయ సిబ్బంది ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా పల్లకి సేవ



**మహానంది ఏప్రిల్ 24 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో శుక్రవారం రాత్రి పల్లకీ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేదపండితులు,అర్చకులు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి,శాస్త్రోకంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల శివనామస్మరణ మధ్య ఆలయ ప్రాంగణంలో పల్లకీ సేవను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## 26 నుండి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు

**బనగానపల్లె ఏప్రిల్ 24నందిపత్రిక**

26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 333వ ఆరాధన గురుపూజ మహోత్సవలు నేలమఠం నందు జరుగునని అర్చకులు శ్రీనివాస ఆచార్యులు తెలిపారు ఈ ఆరాధనోత్సవలకు భక్తులు తప్పక విచ్చేసి శ్రీ వారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు

## రోకియాబి ఉరుసు సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు



**వెలుగోడు, ఏప్రిల్ 24 (నంది పత్రిక):**వెలుగోడు పట్టణంలో ఘనంగా జరుగుతున్న రోకియాబి ఉరుసు సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. శ్రీశైలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శిల్పా భువనేశ్వర్ రెడ్డి పాల్గొని దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజల శాంతి, సౌభ్రాతృత్వం, ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లాలం రమేష్, మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ రెడ్డి, నాయకులు తిరుపమ్ రెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఇలియాస్ ఖాన్, యువ నాయకుడు షంషీర్ అలీ, అలాగే ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఉరుసు సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రార్థనలు చేశారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సాగింది.



## ఆళ్లగడ్డ ఆవోపా అధ్యక్ష, కార్యదర్శులుగా సత్యనారాయణ, గోవిందరాజులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 24,నంది పత్రిక** ఆళ్లగడ్డ ఆవోపా నూతన కమిటీ అధ్యక్షులుగా టంగుటూరు సత్యనారాయణ, కార్యదర్శిగా సూరే గోవిందరాజులు, ట్రెజరర్ గా వంకదార రాజేంద్ర ప్రసాద్ లు ప్రమాణస్వీకారం చేశారు. గురువారం స్థానిక ఆవోపా కార్యాలయంలో ఆళ్లగడ్డ ఆవోపా 2026-28 నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆవోపా రాష్ట్ర కోఆర్డినేటర్ మల్లిపెద్ది నాగేశ్వరరావు(కర్నూలు) ముఖ్య అతిథిగా హాజరై అధ్యక్షులు, కార్యదర్శి, ట్రెజరర్, సభ్యులు, వివిధ సేవా కార్యక్రమాల బాద్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆవోపా సేవలను కొనియాడారు. అనంతరం నాగేశ్వరావు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆవోపా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కసెట్టి ప్రభాకర్ రావు, అధ్యక్షులు గంగిశెట్టి వెంకట సుబ్బయ్య, మహిళా విబాగం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కడియపు చెరువు వద్ద నిర్మాణంలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 24నంది పత్రిక** తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామం పరిధిలోని కడియపు చెరువు వద్ద నిర్మాణంలో ఉన్న భారీ మంచినీటి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం తాడేపల్లిగూడెం పర్యటనలో భాగంగా స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అమృత్ (అమృత్ ) నిధుల కింద సుమారు రూ. 73 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఈ ట్యాంక్ సామర్థ్యం 980 మిలియన్ లీటర్లు కాగా, 54 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడుతోంది. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ట్యాంక్ నిర్మాణం పూర్తిగా దృఢంగా చేపట్టాలని, నిర్మాణంలో వినియోగించే పదార్థాల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. దీర్ఘకాలిక ఉపయోగాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మాణం దృఢంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం పనులు సుమారు 42 శాతం పూర్తయ్యాయని, జూన్ 2026 నాటికి పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం పూర్తయిన అనంతరం తాడేపల్లిగూడెం పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో నీటి కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో పబ్లిక్ హెల్త్ అధికారి విజయ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.



## 5వ విడత రీ సర్వే ప్రక్రియను పొరపాట్లకు తావులేకుండా సమర్థవంతంగా పూర్తి చేయాలి

### జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 24నంది పత్రిక** జిల్లాలో భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా చేపడుతున్న 5వ విడత రీ సర్వే ప్రక్రియను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, సమర్థవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం భీమవరం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల సర్వేయర్లు, డిప్యూటీ తహసీల్దారులతో నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు జిల్లాలో నాలుగు విడతలుగా రీ సర్వే విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. గత నాలుగు విడతలలో ఎదురైన అనుభవాలను, సమస్యలను పరిగణనలోకి తీసుకుని 5వ విడతలో మరింత ఖచ్చితత్వంతో పనులు చేపట్టాలని సూచించారు. భూ సర్వే ప్రక్రియలో పారదర్శకత, నిష్పాక్షికత పాటించడమే కాకుండా ప్రజల్లో నమ్మకం పెంపొందించే విధంగా వ్యవహరించాలని అన్నారు. సర్వే నిర్వహణకు ముందు రైతులకు ముందస్తుగా సమాచారం అందించడంతో పాటు, వారి సమక్షంలోనే భూ కొలతలు చేపట్టాలని స్పష్టం చేశారు. భూ వివాదాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన అన్ని రికార్డులను సక్రమంగా పరిశీలించి సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ 5వ విడతతో జిల్లాలో మొత్తం రీ సర్వే ప్రక్రియ పూర్తవుతుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి అధికారి తమ బాధ్యతను గమనించి సమయపాలనతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వర్క్‌షాప్‌లో జిల్లా సర్వే అధికారి కె.జాషువా, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లాలోని మండల సర్వేయర్లు, డిప్యూటీ తహసీల్దారులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ సమగ్ర గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు నిబద్ధతతో పనిచేయాలి





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 24నంది పత్రిక** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ, జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు, ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులు, సిబ్బందికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామ పంచాయతీలకు విస్తృతమైన అధికారాలు కల్పించబడినట్లు తెలిపారు. స్థానిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని గ్రామాలలో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం ద్వారా గ్రామాలను సుస్థిరంగా తీర్చిదిద్దవచ్చన్నారు. ప్రజల భాగస్వామ్యంతో మౌలిక సదుపాయాల కల్పన, పర్యావరణ పరిరక్షణ, విద్యా మరియు ఆరోగ్య రంగాల అభివృద్ధి, స్వయం పాలన, స్వయం అభివృద్ధి వంటి అంశాలు పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రధాన లక్ష్యాలని వివరించారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలను అందించవచ్చని పేర్కొన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలులో అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండి, వాటిని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజలకు చేరువ కావాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి సంబంధించిన 29 ముఖ్య అంశాలను పంచాయతీరాజ్ శాఖకు అప్పగించినట్లు తెలిపారు. రోడ్లు, వీధిలైట్లు, పారిశుధ్యం, విద్య, వైద్యం, త్రాగునీటి సరఫరా వంటి సేవలపై పూర్తి అవగాహనతో పనిచేస్తే గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఎంపీడీవోలు నాయకత్వ లక్షణాలతో పనిచేసి, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో ప్రజలతో మమేకం కావాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ ఇతర శాఖలతో సమన్వయం పెంపొందించుకోవాలని, ప్రభుత్వ పథకాలపై గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. అలాగే పథకాల వివరాలను తెలియజేసే సమాచార బోర్డులను గ్రామాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. ఐ-గాట్ ఆన్‌లైన్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్న శిక్షణా కోర్సులను గ్రామ, మండల, డివిజనల్ స్థాయి అధికారులు పూర్తి చేసి తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

అనంతరం పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, సచివాలయ వ్యవస్థలోని వివిధ విభాగాలలో విశేష ప్రతిభ కనబరిచిన 47 మంది అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మరియు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పీడీ డాక్టర్ కె.సి.హెచ్.అప్పారావు, జిల్లా స్వర్ణ గ్రామ,స్వర్ణ వార్డు అధికారి వెంకటలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఇ శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్.వెంకటేశ్వరరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, చేనేత & జౌళి శాఖ అధికారి కె.అప్పారావు, జిల్లాలోని ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు మరియు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.






# జిల్లాలో జల జీవన్ మిషన్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**బీమవరం బ్యూరో ఏప్రిల్ 25నంది పత్రిక** పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ప్రాజెక్ట్ పనులను సంబంధిత శాఖల సమన్వయంతో వేగవం తంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. భీమవరం కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో శుక్రవారం జల జీవన్ మిషన్ కింద తీరప్రాంత గ్రామాలకు తాగునీటి సరఫరా ప్రాజెక్ట్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ సంస్థ గెయిల్ కంపెనీ ప్రతినిధి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్ట్ ప్రస్తుత స్థితిగతులను వివరించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఆరు నియోజకవర్గాలకు చెందిన 16 మండలాల పరిధిలో 862 గ్రామాలకు రూ.1400 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్ట్ అమలు జరుగుతోందన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 13.25 లక్షల కుటుంబాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ అమలు భాగంగా మొత్తం 2,662 కిలోమీటర్ల మేర పైపులైన్లు వేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 105 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయని తెలిపారు. జాతీయ రహదారులు చీఎ-165, 216-ూా, 216, రాష్ట్ర రహదారులు, ఆర్ & బి రోడ్లు, పంచాయతీ రోడ్లు, రైల్వే ట్రాక్‌లు, గెయిల్ పైప్‌లైన్లు, సాగునీటి కాల్వల మీదుగా పైపులైన్లు వేయాల్సి ఉన్నందున నిర్మాణంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పైపులైన్ నిర్మాణం వల్ల ఎక్కడా రోడ్లు, కాల్వల గట్లు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన అనుమతులు ముందుగానే సంబంధిత శాఖల నుండి పొందాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో పరిశీలించి క్లియరెన్సులు త్వరితగతిన మంజూరు చేయాలని సూచించారు. ప్రాజెక్ట్‌లో భాగంగా 55 క్లియర్ వాటర్ సంప్స్, 69 ఓహెచ్ఆర్‌లు నిర్మించాల్సి ఉండగా, వీటిలో 29 ఓహెచ్ఆర్‌లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా 1,929 కిలోమీటర్ల పరిధిలో విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. జాతీయ రహదారులు, ఆర్ & బి, గెయిల్ పైప్‌లైన్ల క్రాసింగ్ ప్రాంతాల్లో నిర్మాణ పనుల కోసం రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. పైపులైన్ మార్గంలో ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, ప్రాజెక్ట్ పనులు నిర్ణీత కాలంలో పూర్తి కావడమే కాకుండా నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ ఈఈ శ్రీనివాస్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతినిధి, జిల్లా విద్యుత్ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

# కొల్లేరు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఈ ఎస్ జెడ్ ప్రతిపాదనల ఖరారు పై సమీక్ష సమావేశం

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 24నంది పత్రిక** కొల్లేరు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం పరిధిలో 'పర్యావరణ సున్నిత మండలి' (ఎన్విరాన్మెంటల్ సెన్సిటివ్ జోన్ – ఈ ఎస్ జెడ్ ) ప్రకటన ప్రక్రియలో భాగంగా ప్రతిపాదనల ఖరారు కోసం శుక్రవారం భీమవరం కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ మరియు ఈ ఎస్ జెడ్ కమిటీ చైర్మన్ చదలవాడ నాగరాణి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఇతర భాగస్వామ్యులు (స్టాకేహోల్డర్స్ ) పాల్గొన్నారు. సమావేశంలో స్థానిక ప్రజల నుండి అందిన విజ్ఞాపనలు, అభ్యంతరాలు, సూచనలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొల్లేరు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం చుట్టూ ఉన్న పర్యావరణ సున్నిత మండలి పరిధిలోకి వచ్చే పెంటపాడు, గణపవరం, ఉండి, కాళ్ల, ఆకివీడు మండలాల్లో 2025 జనవరి 6 నుండి 8 వరకు గ్రామసభలు నిర్వహించి ప్రజాభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని తదుపరి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కొల్లేరు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం '+5 కాంటూర్' స్థాయి నుండి 10 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఐదు మండలాల్లోని 31 గ్రామాలలో విస్తరించి ఉన్న గ్రామాల జాబితాలను రెవెన్యూ మరియు సర్వే విభాగాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ జాబితాలను పరిశీలిస్తూ సంబంధిత శాఖల అధికారుల నుండి వివరాలను సేకరించారు. మ్యాపుల ఆధారంగా గ్రామాల స్థానం, భౌగోళిక పరిస్థితులు, ప్రభావిత ప్రాంతాల వివరాలను సమీక్షించారు. ప్రజాభిప్రాయం మేరకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు సంబంధిత అధికారులతో చర్చలు జరిపినట్లు తెలిపారు. సమావేశంలో చర్చించిన అంశాలను సమగ్ర నివేదిక రూపంలో ప్రభుత్వానికి పంపనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి ఈ ఎస్ జెడ్ ప్రతిపాదనల ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏలూరు జిల్లా అటవీ శాఖ వైల్డ్ లైఫ్ అధికారి మరియు మెంబర్ కన్వీనర్ డాక్టర్ ఎ.త్రిమూర్తులు రెడ్డి, సభ్యులు జిల్లా అటవీ శాఖ అధికారి ఆశకిరణ్, భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డ్రైనేజ్ డివిజన్ డిఈఈ జి.వినోద్ చంద్, డిపిఓ వై. దొసిరెడ్డి, జిల్లా మత్స్య శాఖ అధికారి డాక్టర్ డి.శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఆర్ కోటిలింగ రాజు, ఎన్విరన్మెంటల్ ఇంజనీర్ ఏ ఎస్ ఆర్ సి మూర్తి, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ యు.మంగపతిరావు, జిల్లా సర్వే అధికారి జాషువా, గణపవరం, కాళ్ల, ఆకివీడు, పెంటపాడు మండలాల తహసిల్దారులు వై.కె.పి. అప్పారావు, జి.సుందర్ సింగ్, ఫరూక్, సునీల్ కుమార్, ఉండి డిప్యూటీ తహసీల్దార్ సూర్యనారాయణ రాజు, ఆకివీడు మున్సిపల్ కమిషనర్ జి. కృష్ణ మోహన్, ఏలూరు గ్రామదీప్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మనోహరి వెలమాటి పాల్గొన్నారు.

# అంగన్వాడీ ప్రీస్కూలులో విద్యాకార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో నూరుశాతం చేరికలు ఉండాలి.





## అంగన్వాడి ప్రీస్కూలులో ఐదు ఏళ్లు నుండిన 6 మంది పిల్లలను తన కారులో ఎక్కించుకుని ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతిలో స్వయంగా జాయిన్ చేసి, గ్రామ ప్రజలకు, చిన్నారులకు జోష్ నింపిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

**ఏలూరు,బ్యూరో చీఫ్ ఏప్రియల్ 24నంది పత్రిక** : ఏలూరు మండలం పోణంగి గ్రామంలో శుక్రవారం అంగన్వాడి ప్రీస్కూలులో అయిదు సంవత్సరాలు నుండి ప్రతి ఒక్కరిని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతిలో జాయిను చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. అంగన్వాడీ ప్రీస్కూలులో విద్యా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి అంగన్వాడి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందించి ప్రాథమిక పాఠశాలలో 1వతరగతిలో చేరికలు వేగవంతం చెయ్యాలని అన్నారు. ఇదే ప్రీస్కూలులో 6 మందిని తన కారులో ఎక్కించుకుని ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతిలో స్వయంగా జాయిన్ చేసి పిల్లలకు చదువుపట్ల స్ఫూర్తిని నింపామని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడి ప్రీస్కూలులో విద్యా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న 7,480 మందిలో ఇప్పటివరకు 4572 మందిని ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతిలో జాయిన్ చేశామని, మిగతా 2908 కొద్దిరోజుల్లో జాయిన్ చెయ్యడానికి అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. పోణంగి అంగన్వాడీ ఫీస్కూలులో మొత్తం 27 మంది పిల్లలు ఉన్నారని, ఐదు ఏళ్లు నిండి విజయవంతంగా విద్యా కార్యక్రమాన్ని పూర్తిచేసుకున్న 11 మందిలో ఇప్పటికే 5 మంది పిల్లలు ప్రాథమిక పాఠశాలలో జాయిన్ అయ్యారని, మిగిలిన 6 మందిని స్వయంగా కారులో ఎక్కించుకుని ప్రాథమిక పాఠశాలలో 1వతరగతిలో జాయిన్ చేసి, టెస్టు, నోటు పుస్తకాలను అందించామని అన్నారు. ఇది పిల్లలు విద్యాప్రగతికి మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెరగడానికి ఉపయోగ పడుతుందని అన్నారు.అంగన్వాడి ప్రీ-స్కూలులో అందిస్తున్న సేవలు, పిల్లల హాజరు, పోషణ వంటి అంశాలను కూడా పరిశీలించామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో లభించే ప్రయోజనాలుపై అవగాహన కల్పించి, వారిని ప్రభుత్వ పాఠశాలలు వైపు ఆకర్షించేలా చూడాలని అన్నారు. మెరుగైన మౌలిక సదుపాయాలు, సుశిక్షితులు అయిన టీచర్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాలు, ఉచిత యూనిఫారాలు, డిజిటల్ క్లాసు రూమ్లు, నాణ్యమైన బోధన మరియు ఇంగ్లీష్ మీడియం, మధ్యాహ్న భోజనపథకం తదితర పథకాలను విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించి లక్ష్యాలను అధిగమించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఐసిడియస్ పిడి పి.శారద, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, జిల్లా సర్వశిక్ష ఏపిసి డా.కె. పంకజ్ కుమార్, తహశీల్దారు కె.గాయత్రీ దేవి, మండల విద్యాశాఖ అధికారి వి.అరుణ్ కుమార్, సిడీపీవో ఏ.పద్మావతి, ప్రాథమిక పాఠశాల యస్జిటి బి.శాంతిశ్రీ, అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. .





# బీసీ బిడ్డ కుటుంబానికి ఆర్థికసాయం

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**కడప బ్యూరో చీఫ్ ఏప్రిల్ 24నంది పత్రిక** రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాలు కోల్పోయిన జిల్లాలోని తొండూరు బీసీ హాస్టల్ విద్యార్థి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. బాధిత కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించనున్నట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బిడ్డ చనిపోతే కన్నతల్లి పడే వేదన వర్ణనాతీతమని, ఆ శోకం నుంచి కోలుకోవడం అసాధ్యమని ఆవేదన వ్యక్తంచేశారు. పుట్టెడు దు:ఖంలో ఉన్న ఆ కుటుంబానికి తాము ఉన్నామనే భరోసా కల్పించడానికే ఈ చిన్నపాటి ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. వేంపల్లి మండల కేంద్రానికి చెందిన గురు ప్రణీత్ కుమార్(11) తొండూరు బీసీ హాస్టల్ ఉంటూ ఆరో తరగతి చదువుతున్నాడన్నారు. వేసవి సెలవులు ఇవ్వడంతో, అదే హాస్టల్ లో ఎనిమిదో తరగతి చదువుతున్న అన్నయ్య, తల్లితో కలిసి ఆటోలో సొంతూరు పయనమయ్యాడన్నారు. వాటర్ బాటిల్ కొని తిరిగి వస్తుండగా, టిప్పర్ లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో గురు ప్రణీత్ కుమార్ ప్రాణాలు కోల్పోవడం బాధాకర మన్నారు. పసి ప్రాయంలోనే విద్యార్థి విగతజీవిగా మారడం తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. ఇదే విషయం సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లగానే, బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారన్నారు. త్వరలోనే ఈ ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేస్తామని ఇన్చార్జి మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# ఇంధన సరఫరాపై ప్రజలకు విజ్ఞప్తి

**జిల్లాలో డీజిల్, పెట్రోల్ కొరత లేదు**

**వదంతులను నమ్మవద్దు**

**పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం అగ్ని ప్రమాదాలకు దారి తీస్తుంది**

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.**

బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 24నంది పత్రిక పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రస్తుతం దాళ్వా వరి కోతలు వేగంగా సాగుతున్న నేపథ్యంలో, అలాగే ఆక్వాకల్చర్ కార్యకలాపాలు మరియు సాధారణ వినియోగ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పెట్రోల్, డీజిల్ సరఫరా ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగించేలా చర్యలు తీసుకున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లాలో మొత్తం 165 పెట్రోల్ బంకులు ఉన్నాయని, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు మరియు జిల్లా యంత్రాంగం సమన్వయంతో అన్ని రిటైల్ అవుట్లెట్ల వద్ద తగిన నిల్వలు ఏర్పాటు చేసి, అవసరానికి అనుగుణంగా సరఫరా పెంచుతున్నట్లు పేర్కొన్నారు. రైతులు, వాహనదారులు, హార్వెస్టర్ యజమానులు మరియు వ్యాపార వర్గాలకు సరిపడినంత ఇంధనం అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని సూచించారు. ఇంధన సరఫరా సక్రమంగా కొనసాగుతున్నందున అనవసరంగా అధిక మొత్తంలో కొనుగోలు చేయడం అవసరం లేదన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని బ్యారెల్స్, క్యాన్లు, ప్లాస్టిక్ డబ్బాలలో ఇంధనం నిల్వ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఇటువంటి చర్యలు అగ్ని ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని ప్రజలు వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని కోరారు. ఎక్కడైనా ఇంధన సరఫరాలో ఇబ్బందులు ఉన్నట్లయితే సంబంధిత అధికారులకు లేదా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 8121676653కు సమాచారం అందించాలని తెలిపారు. అందిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా,



రిటైల్ అవుట్‌లెట్ యాజమాన్యం వారు పెట్రోల్, డీజిల్‌ను అక్రమంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టించడం లేదా అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు.

## కమ్యూనిటీ సర్వీస్ ప్రోగ్రామ్ పై అవగాహన




బనగానపల్లె ఏప్రిల్ 24నందిపత్రిక స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కమ్యూనిటీ సర్వీస్ ప్రోగ్రాం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత శ్రీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత మాట్లాడుతూ కమ్యూనిటీ సర్వీస్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన ముఖ్య విషయాలను వివరిస్తూ నూతన విద్యావిధానంలో భాగముగా ,విద్యార్థులు సమాజముతో కలిసి ,సమాజములో ఉన్న సమస్యలను , గుర్తించి వాటి పరిష్కార మార్గాలను సూచించడానికి ఈ కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ దోహదం చేస్తుందని తెలిపారు . ప్రాజెక్ట్ నిర్వహణలో అనుసరించాల్సిన నియమాలు, విధానాలు, బాధ్యతలు, అలాగే ప్రాజెక్ట్ సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు ( మరియు క్రమశిక్షణ గురించి స్పష్టంగా వివరించారు. కళాశాల ఇంటర్న్‌షిప్ కోఆర్డినేటర్ డా. ఎస్. మహమ్మద్ గౌస్ కమ్యూనిటీ సర్వీస్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ గురించి సమగ్రంగా వివరించారు ఉమామహేశ్వర రెడ్డి ప్రాజెక్ట్ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాధవి , బోధన సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి మండలంలోనూ పిఎండిఎస్ సాగు కనిపించేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లాలో పిఎండిఎస్ లక్ష్యాలను ఏప్రిల్ 30 లోపు పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు, నంది పత్రిక బ్యూరో.....ప్రతి మండలంలోనూ సాగు కనిపించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం నుండి ఉద్యానవన విస్తీర్ణ అంశాల పై మండల వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతు సాధికారత కేంద్రం (=ాఖ) వద్ద ్రావీణా లక్ష్యాలు మరియు కార్యాచరణ ప్రణాళికపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ విధానంలో 9 నుండి 30 రకాల విత్తనాలు ఉపయోగించవచ్చని, బయో రిసోర్స్ సెంటర్లలో కిలో రూ.100 చొప్పున అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఒక ఎకరానికి సుమారు 1215 కేజీల విత్తనాలు అవసరమవుతాయని, రైతుకు దాదాపు రూ.1500 ఖర్చవుతుందన్నారు. ఒకటి లేదా రెండు సార్లు వర్షం పడినా లేదా నీరు పెట్టినా మొక్కలు పచ్చగా పెరుగుతాయన్నారు. ఆకులు నేలపై కప్పులా ఉండటం వల్ల నేల సారం నిల్వ ఉంటుందన్నారు. ఈ పంటను పశువుల మేతగా ఉపయోగించుకోవడంతో పాటు కొన్ని ఆకుకూరల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. ఖరీఫ్ పంటకు ముందు ఈ పంటను మల్చింగ్ చేయడం ద్వారా నేల సారవంతమై మంచి దిగుబడి సాధ్యమవుతుందన్నారు. ఈరోజు ఉదయం తడకనపల్లి విసిట్ కి వెళ్ళిన సమయంలో ఒక కొత్త మోడల్‌ను న్యాచురల్ ఫార్మింగ్ వారు రూపొందించారన్నారు. ఇందులో ముందు, వెనుక ఒక ట్రెంచ్ ఉంటుందన్నారు. వర్షం పడినప్పుడు అదనపు నీరు బయటకు వెళ్లడానికి మరియు మట్టి కొట్టుకుపోకుండా ఉండటానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో ఈసారి కింద 1,36,000 ఎకరాల సాగు లక్ష్యంగా నిర్ణయించామని, దీనిని ఏప్రిల్ 30 లోపు పూర్తి చేయాలన్నారు. జూన్‌లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్నందున ముందస్తు చర్యలు అవసరమన్నారు. వర్షాలు పడుతున్న ప్రాంతాలు (ఎమ్మిగనూరు, సుంకేసుల, హొళగుంద)ను వినియోగించుకుని సాగు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రైతులను చైతన్యపరచి ప్రతి మండలంలో ఈ సాగు ఉండేలా చూడాలన్నారు. కాబట్టి రైతులను దీనిపై ఒప్పించి, ప్రతి మండలంలోనూ సాగు కనిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు.. ఆర్ఎస్‌కే సిబ్బంది ఈ విషయాన్ని ప్రజలకు చాలా జాగ్రత్తగా చెప్పాలన్నారు. దీనిని ఏప్రిల్ 30వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా పీఎండీఎస్ లేదని తెలిస్తే మాత్రం, ఖచ్చితంగా ఆర్ఎస్‌కే సిబ్బందిపై చర్యలు తీసుకుంటానన్నారు. పంట వైవిధ్యం ఉండాలి, ఎఫ్‌పిఓలు పెరగాలి, డ్రిప్ ఇరిగేషన్ పెరగాలి, హార్టికల్చర్ పెరగాలన్నారు. ఉద్యాన శాఖ కి సంబంధించి అరటి, మామిడి, జాస్మిన్ (మల్లె), స్వీట్ ఆరెంజ్ (బత్తాయి), పప్పాయ (బొప్పాయి), దానిమ్మ... వీటన్నింటికీ మార్కెట్ ఉందన్నారు. ముఖ్యంగా మల్లెపూలకు మంచి మార్కెట్ ఉందన్నారు. కాబట్టి మీరు ఖచ్చితంగా వీటి గురించి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు వివరించి, సాగును పెంచాలన్నారు. ప్రతి రైతు సేవా కేంద్రంపరిధిలో కనీసం 250 ఎకరాల్లో ఉద్యాన వన శాఖ పెంపకాన్ని విస్తరించాలన్నారు. యూరియా వాడకాన్ని తగ్గించాలన్నారు. నీటి వినియోగం ఎక్కువగా ఉండే వరి సాగును తగ్గించాలన్నారు. ఉల్లి సాగును తగ్గించాలని, ఒకవేళ సాగు చేసినా, ఎత్తైన మడులు మరియు డ్రిప్పర్లను ఉపయోగించే పద్ధతులను పాటించాలన్నారు. ఫామ్ పాండ్స్ ను ప్రోత్సహించాలన్నారు. ఏ మండలంలోనైనా రైతు నష్టపోతే, దానికి సంబంధిత మండల అధికారులు మరియు ఆర్ ఎస్ కె సిబ్బందిదే బాధ్యత అని, వారిపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలి.

**సమ్మె నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నర్సంపేట ఘటనపై ఆవేదన**

**ఏఐసిటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు మరిపెల్లి మొగిలి**



కేసముద్రం, ఏప్రిల్ 24(నంది పత్రిక):రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వారి డిమాండ్లను పరిష్కరించాలని ఎంసిపిఐ(యు) అనుబంధ కార్మిక సంఘం ఏఐసిటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు మరిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు. శుక్రవారం కేసముద్రంలో మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల 32 డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరారు. ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పట్టించుకోకపోవడం వల్లే సమ్మెకు దారితీసిందని పేర్కొన్నారు. నర్సంపేటలో ఒక ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన బాధాకరమని, ఇది కార్మికుల మానసిక ఒత్తిడికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే పే స్కేలు వర్తింప చేస్తామని ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సమ్మె కారణంగా సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ, కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. వేతన సవరణలు, ఉద్యోగ భద్రత, పెండింగ్ బకాయిల చెల్లింపులు వంటి అంశాలు అత్యవసరంగా పరిష్కరించాల్సినవని తెలిపారు. కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపి సామరస్యపూర్వకంగా సమస్యలను పరిష్కరించాలని మొగిలి సూచించారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళనలు మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆర్టీసీ సేవలు ప్రజలకు అత్యంత కీలకమైనవని, ఆర్టీసీ సజావుగా నడవడం కోసం కార్మికుల సంక్షేమం ముఖ్యమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఆమోదిస్తే సమ్మెను విరమించేందుకు కార్మికులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్మిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యక్తిపై దాడి ఘటనలో ముగ్గురు వ్యక్తులపై కేసునమోదు

**- ఎస్ఐ జయశేఖర్**

కొత్తపల్లి – నంది పత్రిక : ఓ వ్యక్తిపై దాడి చేసిన ఘటనలో ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జయశేఖర్ తెలిపారు. శుక్రవారం రాత్రి ఆయన తెలిపిన వివరాల మేరకు ఎర్రమఠం గ్రామానికి చెందిన ఎలకంటి చిన్న ఓబులేసు పాతమాదుగుల వద్ద ఉన్న పొలంవిషయంపై పాతగ్రామానికి చెందిన పెద్ద వెంకటస్వామి, చిన్న వెంకటస్వామి, రాజుల మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో ఈ ముగ్గురు వ్యక్తులు చిన్న ఓబులేసుపై కర్రతో దాడిచేసి రక్తగాయాలు చేశారని తెలిపారు. ఈ విషయంపై బాధితుడు ఓబులేసు ఇచ్చిన పిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

## ప్యాపిలిలో సోమవారం ఉచిత మెగా ఆరోగ్య శిబిరం: ప్రముఖ గుండె వైద్య నిపుణులచే ఉచిత పరీక్షలు

నందిపత్రిక –ప్యాపిలి ప్యాపిలి పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యాన్ని చేరువ చేసేందుకు అపోలో ఫార్మసీ, కర్నూలు కిమ్స్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం భారీ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. "ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనే మా లక్ష్యం" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కర్నూలు కిమ్స్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ వీడీడీూ, వీణ, ఐవీ స్వయంగా పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, సలహాలు అందజేస్తారు. ఈసీజీ, 2ఐ ఎకో, బి పి,షుగర్ లెవల్స్ అంతేకాకుండా, అపోలో ఉత్పత్తుల ప్రదర్శన విక్రయం కూడా ఇక్కడ అందుబాటులో ఉంటుంది. అపోలో సర్కిల్ వినియోగదారులకు మందుల కొనుగోలుపై 15% వరకు క్యాష్ బ్యాక్ పొందే అవకాశం ఉంది. ఏప్రిల్ 27 ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకుఅపోలో ఫార్మసీ, ప్యాపిలి. సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9154302328.

## ఇరాన్ ముందు ఇప్పుడు రెండే మార్గాలు ఉన్నాయి: పీట్ హెగ్‌సెత్

ఇరాన్‌పై అమెరికా తన సైనిక ఒత్తిడిని మరింత తీవ్రతరం చేసింది. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో చేపట్టిన నౌకా దిగ్బంధనాన్ని గంటగంటకూ కఠినతరం చేస్తున్నామని శుక్రవారం ప్రకటించింది. ఇరాన్ ముందు రెండే మార్గాలున్నాయని, అణు ఒప్పందానికి అంగీకరించడం లేదా తీవ్ర ఆర్థిక పతనానికి సిద్ధమవడం అని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ స్పష్టం చేశారు.

## రోకియా బీబీ ఉరుసు సందర్భంగా పోటీలు విజయవంతం ఎస్డిపిఐ చేత బహుమతుల పంపిణీ



వెలుగోడు, ఏప్రిల్ 24 (నంది పత్రిక): వెలుగోడులో నిర్వహించిన శ్రీమతి హజరత్ సయ్యదా రోకియా బీబీ ఉరుసు మహోత్సవాల సందర్భంగా క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఇందులో భాగంగా జరిగిన మనిషిచే బండి లాగుట పందెం పోటీలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో అలీ షేర్ మొదటి స్థానం సాధించి విజేతగా నిలిచాడు. ఆయనకు రూ.6,000 నగదు బహుమతిని శ్రీశైలం అసెంబ్లీ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ బహుమతిని అసెంబ్లీ అధ్యక్షుడు ఆరిఫ్ హుస్సేన్ చేతుల మీదుగా విజేతకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆరిఫ్ హుస్సేన్, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతలో ఉత్సాహాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో ఎస్డిపిఐ కార్యవర్గ సభ్యులు తౌసిఫ్, హుస్సేన్, సద్దాం, ఫయాజ్, ఇంతియాజ్, ఇమ్రాన్, పట్టణ నాయకుడు ఇర్ఫాన్, ఇతర బ్రాంచ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగాదివంగత నేత భూమా శోభా నాగిరెడ్డి 12వ వర్ధంతి



ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 24 నంది పత్రిక దివంగత నేత భూమా శోభా నాగిరెడ్డి 12వ వర్ధంతి ఆళ్లగడ్డ నియోజకవర్గం లో ఘనంగా జరిగాయి ఆళ్లగడ్డ పట్టణంలోనిభూమా ఘాట్ లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు మరియు టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ శోభ నాగిరెడ్డి చనిపోయి 12 సంవత్సరాలు అవుతుందంటే నమ్మలేకపోతున్నామని, అమ్మ చనిపోయిన తర్వాత నన్ను ఎమ్మెల్యేగా చేసి కార్యకర్తలకు భూమా అభిమానులకు శోభనాగిరెడ్డిని ఎలా చూసుకున్నారో అఖిలప్రియ ను కూడా అలా చూసుకోవాలని మా నాన్న భూమా నాగిరెడ్డి చెప్పడం జరిగిందని ఆమె తెలిపారు అమ్మానాన్నలు కార్యకర్తలకు ఎంత భరోసా ఇచ్చారో అదే విధంగా మేము కూడా భూమా కార్యకర్తలకు అండగా ఉంటామని, మీరు చూపించే ఈ అభిమానాన్ని మేము ఎన్నడూ మరువలేమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. తెలుగు రెండు రాష్ట్రాల్లో అమ్మ పేరు చెప్తే మమ్మల్ని ఆప్యాయంగా పిలుచుకొని మా కుటుంబానికి ఎంతో అండగా చాలామంది నాయకులు ఉన్నారని ఆమె తెలిపారు. కార్యకర్తల అండ ప్రజల ఆదిరాభిమానాలు మా తల్లిదండ్రులు భూమా శోభా నాగిరెడ్డి దీవెనలు మాకు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. టిడిపి నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు తరలివచ్చి పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com